సూర్య
నేటి దినపత్రిక
వైఎస్ఆర్ కడప / అన్నమయ్య
21 బుధవారం ఆగస్టు 2024 పేజీలు 08

# గ్రామాభివృద్ధికి గ్రామ ప్రజలే సమిష్టిగా కృషి చేయాలి..!

### చెర్లోపల్లె గ్రామసభలో జిల్లా కలెక్టర్ శివశంకర్



పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్: గ్రామాభివృద్ధి, అవసరాల కోసం.. అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతో గ్రామ ప్రజలే సమిష్టిగా.ముందుకు సాగాలని.. జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి గ్రామస్థులకు పిలుపునిచ్చారు.ఈ నెల 23వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించనున్న గ్రామసభల సంసిద్ధతపై.. మంగళవారం పెండ్లిమర్రి మండలంలోని పగడాలపల్లె ఎంపిపి పాఠశాలలో గ్రామ సర్పంచ్ గ్రామసభను నిర్వహించడం జరిగింది. 2024–25 ఆర్థిక సంవత్సరంలో చెర్లోపల్లె గ్రామ పంచాయతీ అభివృద్ధి పనుల గుర్తింపు – ప్రణాళికా ప్రక్రియను రూపొందించుకునేందుకు గ్రామ సర్పంచ్ సంగటి పెద్ద గంగిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ గ్రామసభకు జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. 7 రెవెన్యూ గ్రామాలు, 2500 జనాభాతో ఉన్న 6లో

# ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం : జిల్లా కలెక్టర్



కడప కలెక్టరేట్, మేజర్‌న్యూస్: జిల్లాలో నూతన పరిశ్రమల స్థాపన కోసం ఔత్సాహికులకు మరింత ప్రోత్సాహాన్ని అందివ్వడంతో పాటు ఇండస్ట్రీస్ డెవెలప్మెంట్ పాలసీ (ఐడిపి) ప్రకారం ప్రభుత్వం అన్ని రకాల రాయితీలను అందిస్తుందని.. జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి పేర్కొన్నారు.మంగళవారం కలెక్టరేట్లోని ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) హాలులో జిల్లా పారిశ్రామిక ఎగుమ తులు, ప్రోత్సాహక కమిటీ (డిఐఈపిసి) ప్రత్యేక సమావేశం జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి తోపాటు జేసీ అదితి సింగ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని పటిష్టం చేసి మరింత విస్తృత పరిచేందుకు అన్ని అనుబంధ శాఖలు సమన్వయంతో జిల్లా ఆర్థిక ప్రగతికి ఆయువు పట్టు ఆయన పారిశ్రామిక రంగాన్ని. మరింత అభివృద్ధి పథంలోకి తీసుకురావాలని సూచించారు. రాష్ట్రంలో పారిశ్రామిక పెట్టుబడుల ప్రోత్సాహకాన్ని పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. అదే దిశగా జిల్లాలో కూడా పారిశ్రామిక రంగాన్ని మరింత పటిష్టం చేయాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన ఇండస్ట్రియల్ పాలసీకి అనుగుణంగా జిల్లా ఆర్థిక అభివృద్ధికి దోహద పడేలా. జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి, ఔత్సహిక పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహం అందివ్వనున్నట్లు తెలిపారు. కొత్తగా పారిశ్రామిక రంగంలోకి అడుగిడాలనుకున్న వారికి ఆర్థిక ప్రాత్సాహాన్ని అందించేలా బ్యాంకర్లతో సమన్వయం చేయడం జరుగుతుం దన్నారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ ఔత్సాహిక నూతన పారిశ్రామి కవేత్తలుగా ఎదిగేందుకు ప్రోత్స హించడం జరుగుతోందని, పరిశ్ర మల ప్రమోషన్ కు సంబం దించి ఏవైనా దరఖాస్తులు పెండింగ్‌లో ఉంటే వెంటనే పరిశీలించి పూర్తి చేసేలా చర్యలు చేపడతామన్నారు. జిల్లా స్థాయి నుండి పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో యువతకు పారిశ్రామిక పెట్టుబడులు, యూనిట్ల స్థాపనపై విస్తృతంగా అవగాహన పెంపొందిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ చీఫ్/ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫాక్టరీస్ డిపార్ట్మెంట్ కృష్ణ మూర్తి, ఇండస్ట్రీస్ జీఎం జయలక్ష్మి, లీడ్ బ్యాంక్ చీఫ్ మేనేజర్ జనార్ధనం, అసోసియేట్ మెంబర్లు డిక్కీ కో ఆర్డినేటర్ శివశంకర్, రామమూర్తి నాయక్, సిక్కి కో ఆర్డినేటర్ సి.బాబు, తదితరులు పాల్గొన్నారు

# భూ కబ్జాలకు కేరాఫ్ అడ్రస్ పెద్దిరెడ్డి




## పెద్దిరెడ్డి అవినీతికి అడ్డు అదుపు లేదు

## ఎమ్మెల్సీ భూమి రెడ్డి రాంభూపాల్ రెడ్డి



రాయచోటి, మేజర్‌న్యూస్ : పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి భూ కబ్జాలకు పాల్పడ్డారని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంభూపాల్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నాడు అన్నమయ్య జిల్లా స్టేట్ గెస్ట్ హౌస్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయ అగ్ని ప్రమాద ఘటన, మంగంపేట మైనింగ్ అక్రమాలపై విచారణ జరిపి బాధ్యులను అరెస్ట్ చేయాలంటూ అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడును కలసి ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. అదే విధంగా జగన్మోహన్ రెడ్డి అధికారంలో ఉన్న ఐదు సంవత్సరాల్లో భారీ స్థాయిలో భూ ఆక్రమాల జరిగాయంటూ వివరించారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేసిన భూ దందాలు ఎక్కడ బయటపడతాయన్న ఉద్దేశంతో మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని కాల్చివేసిన సంఘటనను చూసామన్నారు. 70 సంవత్సరాల పైనున్న తన భార్య స్వర్ణలత రెడ్డి పేరు మీద వేల ఎకరాల్లో డికెటి భూములు రిజిస్టర్లు జరిగాయి అంటే పెద్దిరెడ్డి దందాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందన్నారు. పెద్దిరెడ్డి ముఖ్య అనుచరులైన మాధవరెడ్డి, లేడీ డాన్ గా పిలువబడే కట్టా సులోచన భూ అక్రమాలకు పాల్పడ్డారంటూ ఆరోపించారు. వీరిపై పీడీ యాక్ట్ ను ప్రయోగించి రాష్ట్ర బహిష్కరణ చేయాలంటూ ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అదే విధంగా ఓబులవారి పల్లె మండలంలో మంగంపేట వద్ద బైరటీస్ గనులకు కొంత మంది రాజకీయ బలంతో ముగ్గురాయిని అనధికారికంగా తరలించి వందల కోట్లు ఆర్జించారని ఆయన తెలిపారు. ఈ గనుల్లో 2023లో ముగ్గురాయి చోరీకి గురైందని ఏపి ఎండిసి అధికారులు ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కేసులో దర్యాప్తు సరిగా జరగలేదని అసలు సూత్రధా రులను వదిలేసినట్లు ఆయన ఎస్పీకి వివరించారు. మంగంపేట మైనింగ్ లో కూడా భారీగా అక్రమాలు జరిగాయనీ ఈ అక్రమాలు బయటపడాలంటే టిప్పర్లకు ఉన్న జియో ట్యాకింగ్ ద్వారా విచారణ జరపాలన్నారు. గత 5 సంవత్సరాలలో లక్షల టన్నుల ఖనిజం ఎక్కడ నుంచి ఎక్కడికి పోయిందనేది దర్యాప్తు చేయలేదన్నారు. ఈ కేసులో లారిల విషయం కానీ, ఎవ్వరు కొన్నారు అనే విషయాలు కానీ తేల్చలేదన్నారు. ఈ రెండు అంశాలపై అన్నమయ్య జిల్లా ఎస్బీ విద్యాసాగర్ నాయుడుని కలిసి వినతి పత్రం అందజేయడం జరిగిందన్నారు.

# బాల కార్మికుల నిషేధ చట్టం పటిష్టంగా అమలు చేయాలి

### జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



రాయచోటి, మేజర్ న్యూస్: బాల కార్మికుల నిషేధ చట్టం 1986 ను పటిష్టంగా అమలు చేయాలని, బాల కార్మికులు పనిచేస్తున్న పరిశ్రమల యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు బాల కార్మికుల నిషేధ చట్టం 1986, బాల కార్మికుల పరిరక్షణ, పునరావాసం తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ.... అన్నమయ్య జిల్లాలో బాల కార్మికుల నిషేధ చట్టం 1986 ను పటిష్టంగా అమలు చేయాలని జిల్లా కార్మిక శాఖ అధికారులను ఆదేశించారు. అన్నమయ్య జిల్లాలో గ్రానైట్, ఇటుక తదితర పరిశ్రమలలో బాల కార్మికులు పనిచేయకుండా చేయాలని ఆదేశించారు. అనంతరం బాలల హక్కులపై మదనపల్లికు చెందిన వివిధ ఎన్జీవోలు రూపొందించిన రెండు పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.

# కుందూమట్టి తరలింపు పై విచారణ

### మైన్స్ ఇరిగేషన్ అధికారులు పరిశీలన



రాజుపాళెం,మేజర్ న్యూస్: గతంలో కుందూ నది విస్తరణ పనుల్లోభాగంగా నదిలో తవ్విన మట్టిని ఇరువైపులా మట్టి కట్టలు వేశారు. ఆ మట్టిని అక్రమంగా తరలించారని ఇరిగేషన్ అధికారులు సంబంధిత పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. దీనిపై మంగళవారం కడప మైన్స్, ఇరిగేషన్, రెవెన్యూ పోలీస్ శాఖ అధికారులు జిల్లా సరిహద్దులోని రాజోలు ఆనకట్ట నుండి ఖాజీపేట మండలం ఏటూరు వరకు కుందూనదిని పరిశీలించారు.నదిలో నుంచి తవ్విన మట్టి ఏ మేరకు కట్టలు వేయడం జరిగింది ఎంతవరకు అక్రమంగా మట్టిని తరలించారు దానిపై పరిశీలించారు. సంబంధిత ఇరిగేషన్ అధికారులతో మట్టి తరలింపు పై చర్చించారు. త్వరలోనే ఈ అక్రమ మట్టి తరలింపు పై చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది ఈ పరిశీలన కార్యక్రమంలో ఇరిగేషన్ ఎస్ ఈ సుబ్బరాయుడు ఈఈ రాజశేఖర్ డిఈ బ్రహ్మారెడ్డి కడప మైన్స్ అధికారులు రెవెన్యూ పోలీస్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్

### ట్రాఫిక్ సి.ఐ.హాజీవల్లి



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్: జిల్లా యస్.పి ఆదేశాలతో, పులి వెందుల డి.యస్.పి ఉత్తర్వుల మేరకు మంగళవారం ట్రాఫిక్ సి.ఐ, డి.హాజీ వల్లి ఆటో డ్రైవర్లను సమావేశపరచి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది ఈ సంద ర్భంగా ట్రాఫిక్ సిఐ ఆటో డ్రైవర్లను ఉద్దేశించి మాట్లాడుతూ..ప్రతి ఒక ఆటో డ్రైవర్ తప్పనిసరిగా లైసెన్స్, ఇన్సూరెన్స్, ఆర్.సి కలిగి,యూనిఫామ్ ధరించి ఆటో నడుపవలయునని, పులివెందులటౌన్ నందు సుమారు 600 ఆటోలకు గాను దాదాపు 340 ఆటోలకు పి.ఎస్ నెంబర్లు మంజూరు చేసినట్లు, మిగిలిన వారు ప్రతి ఒక్కరు పోలీస్ స్టేషన్‌నకు వచ్చి పి.ఎస్ నెంబర్లను మంజూరు చేసుకోవలేనని, ప్రజలు ఆటోలలో ప్రయాణిస్తున్నప్పుడు తమ విలువైన వస్తువు లుగాని లేదా డబ్బులు గాని మరచిపోయి వెళ్ళినప్పుడు వాటిని డ్రైవర్లు పోలీస్ స్టేషన్ నందు అప్పగించవలెనని గుర్తుచేశారు. ఆటోలలో పరిమితికి మించి ప్రజలను ఎక్కించుకొని నడుపరాదని, ఆటోలను వారికి కేటాయించిన ఆటో స్టాండ్ లలో మాత్రమే ఉంచుకోవలెనని, ఎక్కడపడితే అక్కడ పార్కింగ్‌లు చేయరాదని హెచ్చరిస్తూ, ప్రతిఒక్క ఆటోడ్రైవర్ తప్పకుండా రికార్డ్స్ కలిగి, ట్రాఫిక్ రూల్స్‌ను పాటిస్తూ ఆటోలను నడపవలయునని, లేనిచో వారిపై ఎం విఏసిటీ ప్రకారము కేసులు నమోదు చేసి వాహనాలు సీజ్ చేస్తామని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన వైద్యసేవలు అందించడమే ఆరోగ్య సిబ్బంది లక్ష్యం



తొండూరు మేజర్‌న్యూస్ : ప్రభుత్వాస్పత్రులకు వచ్చే రోగులకు మెరు గైన వైద్య సేవలను అందించడమే మా లక్ష్యం అని ఏఎన్ఎం యం గౌరీ తెలిపార్ను మంగళవారం మండల పరిధిలోని ఇనగలూరు వైయస్ క్లినిక్ లో ఆసుపత్రికి వచ్చిన రోగులకు రక్త పరీక్షలు బిపి,షుగర్ లెవెల్స్‌ను పరీక్షించార్ను అలాగే మందులు మాత్రలు పంపిణీ చేశార్ను సమావేశంలో ఆశ వర్కర్లు టి . రమాదేవి పి. వరలక్ష్మి రోగులు ఆసుపత్రి సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు .

## ఉచితంగా స్కూల్ బ్యాగులు పంపిణీ



వేంపల్లె మేజర్ న్యూస్:రాష్ట్ర ప్రభుత్వం ప్లస్ 2 విద్యార్థులకు ఉచితంగా బ్యాగులను పంపిణీ చేసినట్లు ఇంఛార్జి ప్రిన్సిపాల్ చెరుకూరి శ్రీనివాసులు అన్నారు. మంగళవారం స్థానిక జడ్పీ బాలికల హైస్కూల్ లోని ప్లస్ 2 విద్యా ర్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఈ ఏడాది పాఠ్య, నోటు పుస్తకాలతో పాటు బ్యాగులను కూడా పం పిణీ చేయడం హర్షణీయమన్నారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో ఇంటర్ విద్య ను బలోపేతం చేసేందుకు మరిన్ని వసతులు కల్పించాలన్నారు. ల్యాబ్ సౌక ర్యం, మౌలిక సదుపాయాలు, మధ్యాహ్న భోజనాన్ని కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వెంకట్, రమేష్, గురునాథ్ రెడ్డి, రెడ్డిసాయి, రాధ, కృష్ణవేణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కడపలో కమిషనర్ వై.ఓ.నందన్ మార్నింగ్ విజిట్

కడప ఐటిఐ, మేజర్‌న్యూస్: కడప నగరంలో మంగళవారం మార్కింగ్ విజిట్‌లో భాగంగాకమిషనర్ వై ఓ నందన్ గండి వాటర్ వర్క్స్, జగనన్న కాలనీ, పక్కిర్పల్లి చెరువు, సిస్ఐ చర్చి మరియు నిరంజన్ నగర్ కాలనీలను ఇంజనీరింగ్,టౌన్ ప్లానింగ్ మరియు శానిటేషన్ విభాగ అధికారులతో కలసి పరిశీలించారు. కమిషనర్ కడప ప్రజల లకు నీటి సరఫరా సమృద్ధి ఏర్పాటు చేయుట కొరకు గండి వాటర్ పంపు హౌస్ పరిశీలించారు. స్టాక్ రిజిస్టర్లు, అటెండెన్స్ రిజిస్టర్లు ఏర్పాటు చేసుకోవాలని ఇంజనీరింగ్ విభాగ అధికారులను ఆదేశించారు. ఇన్ ఫిల్టరేషన్ వెల్ వద్ద పైప్ లైన్ పరిశీలించి పంపు హౌస్ నందు 75 హెచ్ పి మోటార్స్ పరిశీలించారు. లింగంపల్లి పంప్ హౌస్ వద్ద ఏర్పాటు చేయవలసినటువంటి వసతులు మరియు మిషనరీ సంబంధిత ఫైల్స్ వెంటనే సబ్మిట్ చేయాలని సూచించారు. వాటర్ ట్యాంక్ నందు పైపులు నీరు బయటకు వెళ్లకుండా తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. హెడ్ వాటర్ వర్క్స్ వద్ద సీసీ కెమెరాస్ వాడుకలోకి తీసుకువచ్చే విధంగా 125 హెచ్ పి మోటార్ యొక్క వివరాలను పరిశీలించారు.ట్రాన్స్ఫార్మర్స్ రిపేర్స్ ఇమ్మీడియేట్ గా రిపేర్ చేయాలని సూచించారు. కేబుల్స్ బయటికి రాకుండా పి వి సి పైప్ లో ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ట్యాంకు పై ఉన్నటువంటి క్లోరినేషన్ పైప్స్ నకు క్యాప్స్ ఏర్పాటు చేయాలని అధికా రులను ఆదేశించారు. కమీషనర్ జగనన్న అన్న కాలనీని తనిఖీ చేసారు అక్కడ ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. లైట్స్ మరియు వాటర్ పైప్ లైన్ కనెక్షన్స్ కంప్లీట్ చేశావిధంగా చూడాలని పబ్లిక్ హెల్త్ అధికారులకు సూచించారు. కమీషనర్ చెరువుకి సమీపంలో బోర్డు పెట్టించాలి అని శానిటేషన్ అధికారులకు సూచించారు. పక్కిర్పల్లి రోడ్ పై ఉన్న ఎంక్రో



చ్మెంట్స్ తక్షణమే తొలిగించాలి అని టౌన్ ప్లానింగ్ అధికారులకు అదేశించారు. సిస్ఐ స్కూల్ దెగ్గర నిర్మిస్తున్నటువంటి రూమ్స్‌ని ప్లానింగ్ విభాగ అధికారులతో తనిఖీ చేసారు. నిరంజన్ నగర్ నందు ప్రజలు అర్జీ మేరకు కమిషనర్ గారు స్వయంగా ఆ యొక్క సమస్యను పరిశీలిస్తూ పరిస్థితి ఆ యొక్క ప్రాంతం నందు రోడ్లు మరియు మురికి నీరు వేలుటకు కాలువల యొక్క నిర్మాణానికి తగిన ప్రణాళికలను సిద్ధం చేయవలసినదిగా ఇంజనీరింగ్ విభాగ అధికారులకు సూచించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలకుండా తగు చర్యలు తీసుకోవలసినదిగా ఇంజనీరింగ్ విభాగ అధికారులకు ఆదేశించారు. హెడ్ వాటర్ వర్క్స్ వద్ద ఉన్నటువంటి వేస్ట్ మెటీరియల్ కి సంబంధించి రిపోర్ట్ వెంటనే సబ్మిట్ చేయవలసిందిగా ఇంజనీరింగ్ విభాగ అధికారులను ఆదేశం చారు.

## ప్రపంచ దోమల దినోత్సవం

### సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య



పులివెందుల అర్బన్, మేజర్ న్యూస్ : పులివెందుల అర్బన్ లోని బాలికల హాస్టల్ విద్యార్థులకు సబ్ – యూనిట్ అధికారి సిద్దయ్య ఆద్వర్యంలో దోమల వల్ల మలేరియా వ్యాపిస్తుందని 1897లో బ్రిటిష్ వైద్యుడు సర్ రోనాల్డ్ రాస్ కనుగొన్నారు. ప్లాస్మోడియం పరాన్నజీవులు దోమల రక్తం ద్వారా వ్యాపిస్తాయి. ఇది కాలేయానికి చేరిన తర్వాత ఎర్ర రక్త కణాలను వేగంగా సోకుతుంది. దీనిపై పరిశోధన చేసినందుకు రోనాల్డ్ రాస్ కు 1902లో ఫిజియాలజీలో నోబెల్ బహుమతి లభించింది. దోమల వల్ల వచ్చే వ్యాధులపై అవగాహన మరియు దీనితో పాటు, వ్యాధుల లక్షణాలు మరియు చికిత్స గురించి కూడా సమాచారం ఇవ్వబడింది. దీనివల్ల అనారోగ్యం బారిన పడకుండా ఉండేందుకు అనాఫిలిస్ అడ దొమకాటు వలన మలేరియా వ్యాపి స్తుందని ఎవ్వరు దోమకాటు కు గురి కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని విద్యార్థులకు సిద్దయ్య తెలియజేశారు. ఈ కార్యక్రమములో హాస్టల్ సంక్షేమ అధికారిణి శ్రీమతి. కళావతి పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ జీవితం స్ఫూర్తిదాయకం

### డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



వేంపల్లె, మేజర్‌న్యూస్: భారతరత్న, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ గొప్ప దార్శనికుడని, ఆయన స్ఫూర్తిదాయకమని మాజీ రాజ్యసభ సభ్యుడు, కాంగ్రెస్ సీనియర్ నేత డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘ నంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 73,74 రాజ్యాం గ సవరణల ద్వారా స్థానిక సంస్థలకు రాజ్యాంగ ప్రతిపత్తి కల్పించి గ్రామ స్వరాజ్యానికి బాటలు వేశారన్నారు. స్థానిక ప్రభుత్వాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించి మహిళా సాధికారత కోసం కృషి చేశారన్నారు. ఎలక్ట్రానిక్, సమాచార విప్లవాన్ని శ్రీకారం చుట్టారని, ప్రతి ఇంట్లో టీవీ, ప్రతి ఒక్కరి చేతిలో సెల్‌ఫోన్ లు ఉన్నాయంటే రాజీవ్ గాంధీ కృషినే అన్నారు. ఓటు వయోపరిమితిని 21 నుంచి 18 ఏళ్లకు తగ్గించిన ఘనత రాజీవ్ గాంధీకే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో యువనేత ధృవకుమార్ రెడ్డి, సుబ్రమణ్యం, రామకృష్ణ, అమర్, ఉత్తన్న, బాబు, సుబ్బరాయుడు, రాజా, వేమయ్య, వెంకటేష్, మదార్ తదితరులు పాల్గొన్నారు.

## దోమల నియంత్రణపై అవగాహనా సదస్సు



కడప ఐటిఐ మేజర్ న్యూస్: కడపనగరంలోని డిఎమ్ అండ్ హెచ్ ఓ కార్యాలయంలో మంగళవారం దోమల నియంత్రణపై అవగాహనా సదస్సు ఏర్పాటు చేశారు. ప్రపంచ దోమల దినోత్సవం పురస్కరించుకొని డిఎమ్ హెచ్ ఓ డాక్టర్ నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో దోమల నివారణపై చర్చించారు. దోమలు పుట్టకుండా, కుట్టకుండా చేసి దోమల ద్వారా వచ్చే మలేరియా, డెంగ్యూ,చికెన్ గున్యా, మెదడువాపు మరియు బోదకాలు వంటి వ్యాధులనుండి రక్షణ పొందుదాం అను నినాదముతో జిల్లాలోని ప్రజలందరికీ అవగాహన కల్పించాలన్నారు. సార్ రోనాల్డ్ రోస్ 13-05-1857 లో జన్మించాడు.1897 లో మలేరియా పారసైట్ దోమ ద్వారా వ్యాప్తి చెందుతుందని కనుగొన్నాడు.ఇందుకుగాను1902 లో నోబెల్ బహుమతి పొందాడు. కార్యక్రమంలో డిపిఎమ్ ఓ డాక్టర్ భూషణ్ రెడ్డి, డిఎమ్ఓ మనోరమ, ఖాజా మొహిద్దిన్, ఆర్.బి.ఎస్.కే కోఆర్డినేటర్ డాక్టర్ రమేష్, డీ.ఎస్.ఓ డాక్టర్ వెంకట చంద్రారెడ్డి, ఏ.ఎం.ఓ వెంకటరెడ్డి మలేరి యా, ఎపడమిక్, డెమో సిబ్బంది పాల్గొన్నారు.

## నేషనల్ యూనియన్ పోస్టల్ ఎంప్లాయిస్ సెక్రెటరీ గా వి సత్యనారాయణ ఎన్నిక



జమ్మలమడుగు రూరల్ మెజర్ న్యూస్: ప్రొద్దుటూరు డివిజన్ తపాలా ఉద్యోగులు యూనియన్ నేషనల్ యూనియన్ పోస్టల్ ఎంప్లాయిస్ సెక్రటరీగా వి సత్యనారాయణ ఎన్నిక చేస్తూ తపాలా ఉద్యోగుల రాష్ట్ర సెక్రె టరీ పిఎస్ డేవిడ్ రాజ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆగస్టు 18 ప్రొద్దుటూరు లో జరిగిన ద్వి వార్షిక సమావేశంలో డివిజనల్ కాన్ఫరె న్సో డివిజనల్ సెక్రటరీనీ ఎన్నిక చేయడం జరిగింది. వి సత్యనారాయణ ప్రస్తుతం ప్రొద్దుటూరు డివిజన్ పోస్ట్ ఆఫీస్ లో పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ ఆఫీసర్గా విధులు నిర్వహిస్తున్నారు. సత్యనారాయణ నేషనల్ యూనియన్ పోస్టల్ ఎంప్లాయిస్ యూనియన్ లో సమస్యలకు కృషికి, ఉద్యోగుల సంక్షేమానికి కృషి చేస్తున్నారు. వీరి సేవలను గుర్తించిన రాష్ట్ర సెక్రెటరీ సత్యనారాయణను ఏకగ్రీవంగా సెక్రెటరీగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం పత్రికా ముఖంగా మాట్లాడుతూ ఈ అవకాశం ఇచ్చి నటువంటి రాష్ట్ర సెక్రెటరీకి ధన్యవాదాలు తెలియజేశారు. ఉద్యోగుల సంక్షే మం కోసం ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని సమస్యలు ఉద్యోగులకు ఉన్నతాధికారులతో మాట్లాడి వెంటనే సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. సెక్రెటరీగా ఎన్నికైనటువంటి వి.సత్యనారాయణను తపాల ఉద్యోగులందరూ శుభాకాంక్షలు తెలియజేశారు.

# హబీబ్ బాష సర్పంచ్ పదవికి అనర్హుడు : టీడీపీ శ్రేణులు



పీలేరు మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా పీలేరు మేజర్ పంచాయతీలో దాదాపు3కోట్ల రూపాయలు అవినీతి జరిగిందని పీలేరు శాసన సభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఫిర్యాదుతో సంబంధిత ఆడిట్ అధికారులు నిగ్గు తేల్చారని, నిధుల దుర్వినియోగంపై వివరణ ఇవ్వాలని షోకాజ్ నోటీసులు కూడా జారీ చేశారని అన్నారు. ఆ నోటీసులకు జవాబు చెప్పకుండా మళ్లీ సర్పంచి పదవి చేపట్టడం అనైతికమన్నారు. నిధుల దుర్వినియోగంపై స్పష్టత ఇచ్చాకే ఆయన బాధ్యతలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న వైసీపీ సర్పంచ్ హబీబ్ బాషా పదవికి అనర్హుడని టీడీపీ శ్రేణులు మండిపడ్డారు. పట్టణంలో పలు చోట్ల త్రాగునీటి కొరతతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,స్థానిక ప్రజలు మొర పెట్టుకొన్న పట్టించు కోవడం లేదని అన్నారు. గత పంచాయతీ ఎన్నికలు ప్రజాస్వామ్య పద్ధతిలో కాకుండా ప్రత్యర్థులను బెదిరించి సంబంధిత పత్రాలను చించి సర్పంచ్ పదవి పొందిన హబీబ్ బాష పంచాయతీ కార్మికులకు పి.యఫ్, వేతనాలు4నెలల నుండి చెల్లించకుండా వేధించడం తగదని హితవు పలికారు. తాగు నీటి సరఫరా విషయంలో కార్మికులు విధుల్లో ఆటంకం కల్పిస్తూ ,తెలుగుదేశం పార్టీ ప్రభుత్వానికి చెడ్డ పేరు తేవడానికి కుట్ర పన్నుతున్నట్లు తమకు అనుమానం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు



రాజంపేట, మేజర్ న్యూస్: అన్నమయ్య జిల్లా రాజంపేట మం డలంలోని గొల్లపల్లె నారప్ప రెడ్డి పల్లెలో గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు కార్యక్రమాన్ని రాజంపేట డివిజన్ ప్రాంతీయ పశువైద్యశాల ఉపసంచాలకులు డాక్టర్. వై.విజ య భాస్కరరావు మంగళవారం ప్రారంభించారు. జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకంలో భాగంగా మంగళవారం నుంచి సెప్టెంబరు 18వ తేదీ వరకు రాజంపేట డివిజన్లోని నాలుగు సంవత్సరాల వయస్సు దాటిన అన్ని ఆవులు, గేదెలకు టీకాలు వేస్తామని ఆయన తెలిపారు.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో భారీ అగ్ని ప్రమాదం



రాజంపేట, మేజర్ న్యూస్ పట్టణంలోని ఉస్మాన్ నగర్ సమీపంలో బైపాస్ రోడ్డులో వి.ఆర్. కార్ డేకార్స్‌లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ అగ్ని ప్రమాదంలో పూర్తిగా దగ్ధమైన కార్లకు సంభందించిన విలువైన సామాగ్రి అగ్నికి ఆహుతి అయ్యాయి. దాదాపు 12 లక్షల మేర నష్టం వాటిల్లినట్టు అంచనా వేశారు. ఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక దళం సిబ్బంది దట్టమైన పొగలు, మంటలను అదుపు లోకి తెచ్చినారు. బాధితుడు రమణ భారీ నష్టంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ఇసుకఅక్రమ రవాణా అరికట్టాలి : ఏఐటీయూసీ



రాజంపేట, మేజర్ న్యూస్ రాజంపేటలో ఇసుక రీచ్‌లను ఏర్పాటు చేసి భవణ నిర్మాణ కార్మికులకు పనులు కల్పించి ఆదుకోవాలని ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాగసుబ్బారెడ్డి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, ఏపీ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గాలి చంద్ర డిమాండ్ చేశారు. మంగళవారం ఆర్ అండ్ బీ బంగ్లా నుంచి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించి అనంతరం సబ్ కలెక్టర్ కార్యా లయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగు ఐదు నెలలుగా రాజంపేట పరిసర ప్రాంతాల్లో వేలాది మంది భవణ నిర్మాణ రంగం మీద నిర్మాణ రంగ కార్మికులు పనిచేస్తున్నారని వారికి పనులు చేయడానికి పనులు లేక నిర్మాణ రంగం కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని రాష్ట్రంలో ఇసుక పాలసీ అమలు చేసి నిర్మాణ రంగం కార్మికులను ఆదుకోవాలని అన్నారు. రాజంపేట పరిసర ప్రాంతాల నుంచి ఇసుక అక్రమ రవా ణా జరుగుతున్నదని ట్రాక్టర్ ఇసుక 7000, టిప్పర్ ఇసుక 30000 అక్రమ రవాణా చేసి అమ్ముకుంటున్నారని అక్రమ రవాణాను అడ్డుకునేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు రాధాకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షుడు ఎంఎస్‌రాయుడు, ఏఐటీయూసీ రాజంపేట పట్టణ కార్యదర్శి సికిందర్, నాగేశ్వరరావు భవణ నిర్మాణ కార్మిక సంఘం నాయకులు వెంకటయ్య, నరసింహ, మహమ్మద్ హుస్సేన్, నన్నే సాహెబ్, కాయల రమణ, ఈ.రమణ,వెంకప్ప, భాస్కర్, సుబ్రహ్మణ్యం, రమేష్, నాగరాజు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యం, చెత్త సేకరణపై శిక్షణ కార్యక్రమం



కలికిరి మేజర్ న్యూస్: సర్పంచులకు కార్యదర్శులకు మూడు రోజులు పాటు ఇస్తున్న శిక్షణ కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు మంగళవారం కలికిరి మండల కార్యాలయం నందు శిక్షణ అధికారి రెడ్డి నాయక్ ఎంపీడీవో గంగయ్య ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో పారిశుధ్యము చెత్త సేకరణ చెత్త సేకరణలో రీసైకిలింగ్ ద్వారా సంపద సృష్టించే విధానంపై సర్పంచులకు కార్యదర్శులకు అవగాహన శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా కలికిరి గ్రామపంచాయతీలోని చింతలవారిపల్లి చెత్త సేకరణ భవనాల వద్ద చెత్తసేకరణ, తద్వారా సంపద సృష్టించే విధానాన్ని వారికి శిక్షణ ద్వారా తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో మండలంలోని సర్పంచులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

# ప్రపంచ దోమల నివారణ దినోత్సవ ర్యాలీ



పుల్లంపేట, మేజర్ న్యూస్ మండల పరిషత్ ప్రాథమిక పాఠ శాల బావికాడ పల్లె క్యాచ్మెంట్ ఏరియాలోని గ్రామంలో ఈరోజు ప్రపంచ దోమల నివారణ దినో త్సవం ర్యాలీ నిర్వహించడం జరి గింది. ప్రధానోపాధ్యాయులు సాం బశివరావు ఏఎన్ఎం కళావతి ఉపాధ్యాయురాలు శాంతకుమారి ఈ ర్యాలీలో పాల్గొ నడం జరిగింది. ఈ ర్యాలీ ద్వారా ప్రజలకు ఇంటి పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకోవాలని, తొట్లల్లో నీళ్లు ఎక్కువ రోజులు నిలువ లేకుండా ఉంచాలని, అలా నిలవ ఉన్నచో దోమల లార్వాలు పెరిగి దోమలు ఎక్కువగా వృద్ధి చెందుతాయని తెలియజేయడం జరిగింది. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, భోజనం తిన్న తర్వాత తినక ముందు హ్యాండ్‌వాష్ చేసుకోవాలని గ్రామంలో ఎక్కడైనా మురుగుకుంటలలో ఉంటడే నీటిని పరిశుభ్రం చేసుకోవాలని తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో ఆయా గంగాదేవి విద్యార్థులు పాల్గొన్నారు.

# అక్రమ మైనింగ్‌కు పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి : సిపిఎం



మదనపల్లి రూరల్ మేజర్ న్యూస్ అక్రమ మైనింగ్ చేస్తున్నట్లు ప్రకటిం చిన జేసిబి మధు, తెదేపా నాయకులు అర్జె వెంకటేష్, విద్యా సాగర్‌పై క్రిమినల్ కేసులు నమోదు చెయ్యా లని సిపిఎం అన్నమయ్య జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. మంగళవారం మైనింగ్ మాఫియా అక్రమంగా తరలించి డంప్ చేసిన ఇసుక, మట్టి మేటలను సాక్ష్యధారాలతో పట్టించిన అనంతరం మదనపల్లి పట్టణంలో జరిగిన విలేకరుల సమావేశంలో శ్రీనివాసులు మాట్లాడుతూ అధికార పార్టీ మారినా, అక్రమ మైనింగ్ మారలేదని, షంషీర్ కనుసన్నలలో మైనింగ్ నడుస్తోందని చేసిన ఆరోపణలకు కట్టుబడి ఉన్నామన్నారు. ఆరోపణలకు అనుగుణంగా బహుదా నుండి అక్రమంగా తర లించి బార్లపల్లి వద్ద డంపింగ్ చేసిన 50టిప్పర్ల ఇసుక షంషేర్, మధుసూదన్ రెడ్డికు చెందినదేనని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో చిప్పిలి సమ్మర్ స్టోరే జ్ ట్యాంక్ నుండి ఇసుకను కొల్లగొట్టిన మధుసూదన్ రెడ్డి, మొరవ రిపేరీ పేరుతో ఎమ్మెల్యేను మభ్యపెట్టి షంషేర్, మధుసూదన్ కుమ్మక్కై ఇసుకను అమ్ముకుంటున్నారని ఆరోపించారు. 300లోడ్‌లకు అనుమతి ఉందని ప్రక టించి, పది బండ్లలో ఇసుక తోలుతున్నామని ప్రకటించాడంటే మధుసూదన్ ఎంత బరితెగించాడో ఇట్టే అర్థం అవుతోందని అన్నారు. అక్రమమైనింగ్ చేస్తు న్నట్లు అంగీకరించిన మధుసూదన్, ఏఎన్ఎస్ శ్రీనివాసులు, బహిరం గంగా అక్రమ మైనింగ్‌కు మద్దతుగా నిలిచిన అర్జె వెంకటేష్, నాదెళ్ల విద్యాసాగర్‌పై క్రిమినల్ కేసులు నమోదు చెయ్యాలని డిమాండ్ చేశారు. అక్రమ మైనింగ్‌పై సమగ్ర విచారణ జరిపించాలని ఎవరి ప్రమేయం ఉన్నా అందరినీ శిక్షించాలని, టిప్పర్లు, జేసిబిలు, హిటాచిలు అన్నింటికి జిపిఎస్ ట్రాకింగ్ సిస్టం అమర్చాలన్నారు. మైనింగ్ మాఫియాకు వ్యతిరేకంగా జిల్లా వ్యాప్త ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.

# వెలుగు సంస్థలో విక్రమ్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : వెలుగు సంస్థ నందు మంగళవారం మల్లయ్యకొండ మాజీ చైర్మన్,కనుగొండ మద్దిరెడ్డి కుమారుడు విక్రమ్ రెడ్డి జన్మదిన వేడుకలు ఎంతో అట్టహాసంగా జరిగాయి.విక్రమ్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా వెలుగు ప్రత్యేక పాఠశాల వృద్ధాశ్రమం నందు ఉదయం అల్పాహారం ఏర్పాటు చేశారు. కార్యక్రమం నందు కనుగొండ మద్దిరెడ్డి,రెడ్డినాడు రామ్మోహన్ రెడ్డి,వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి,కన్వీనర్ భాగ్యలక్ష్మీ పాల్గొన్నారు. మొదటగా వెలుగు ప్రత్యేక పాఠశాల వృద్ధాశ్రమంలో చిన్నారులు, వృద్దులు ప్రార్థనతో ప్రారంభించి విక్రమ్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఇందులో భాగంగా కేక్ కట్ చేసి కే.మద్దిరెడ్డి అందరికి పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో వెలుగు ప్రిన్సిపాల్ లీనా కుమారి, సోషల్ వర్కర్ గీత,వెలుగు సిబ్బంది స్వీటీ, చిన్నారులు వృద్దులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామస్తులతో అవగాహన సదస్సు



చిన్నమండెం మేజర్ న్యూస్ చిన్నమండ మండలంలోని కొత్తపల్లి గ్రామ పంచాయతీలోని శ్రీరామ్ నగర్ కాలనీలో మంగళవారం గ్రామస్తులతో ఎస్సై సుధాకర్ అవగాహన సదస్సు నిర్వహించారు ఈ గ్రామస్తులతో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో చిన్న వయసులో వివాహాలు కానీ సూసైడ్ లాంటివి గాని ఇల్లీగల్ గ్రామాల్లో చేయడం గాని మంచి పద్ధతి కాదని ఎలాంటి సమస్యలు ఉన్న పోలీస్ స్టేషన్ కు విన్నవించడమే కాకుండా ఎస్సై ఫోన్ నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని ఎస్ఐ సుధాకర్ తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్సై సుధాకర్ ఎస్ఐ రఘురామయ్య హెడ్ కానిస్టేబుల్ నాగేందర్ నాయక్ చిరంజీవి గ్రామస్తులు పాల్గొన్నారు

## జాతీయస్థాయికి ఎంపికైన పోరుమామిళ్ల టైక్వాండో క్రీడాకారులు

### మాస్టర్ నాయబ్ రసూల్



పోరుమామిళ్ల మేజర్‌న్యూస్: ఈనెల 17, 18 తేదీలలో విజయనగరం లోని రాజీవ్ స్టేడియంలో రాష్ట్రస్థాయి జూనియర్స్ మరియు సీనియర్స్ టైక్వాం డో ఛాంపియన్ పోటీలలో పోరుమామిళ్ల నుండి ఐదుగురు క్రీడాకారులు జా తీయస్థాయికి ఎంపికైనట్లు మాస్టర్ నాయబ్ రసూల్ తెలిపారు. ఈ పోటీలకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రివర్యులు కొండేటి శ్రీనివాస్ మరియు ఎమ్మెల్యే అతిథిగజపతి పాల్గొన్నారు. జూనియర్స్ విభాగంలో బంగారు పతకాలు సాధించినవారు సెప్టెంబర్ 7, 8 మరియు 9వ తేదీలలో ఉత్తర ప్రదేశ్ లోని ఆగ్రాలో జరుగు జాతీయ స్థాయి పోటీలలో పాల్గొంటారని ,అలాగే సీనియర్స్ విభాగంలో బంగారు పతకాలు సాధించినవారు తెలంగాణ లో అక్టోబర్ నెలలో జరుగు జాతీయస్థాయి పోటీలలో పాల్గొంటారని మాస్టర్ తెలిపారు. జూనియర్ విభాగంలో బంగారు పతకాలు సాధించినవారు మౌనిక, ఖాసిం, లక్ష్మీయోగిభరత్, సాయి కృష్ణతేజలు, కాంస్యపతకాలు సాధించినవారు ఆశిక్అమర్నాథ్, సాజిద్, చరణ్ తేజ లు,సీనియర్స్ విభాగంలో సాయిప్రీతి బంగారు పతకం,ఉస్మాన్ భాష ,కాశిబాబా రజతపతకాలు అలాగే కవిత, గురుతేజ,దిలీప్, వెంకటనారాయణ కాంస్య ప తకాలు సాధించారు. కడప జిల్లా తరపున కోచ్ మేనేజర్లుగా ఉస్మాన్ భాష మరియు సుభాష్ పాల్గొన్నారని మాస్టర్ నాయబ్ రసూల్ తెలిపారు.

## 13 ఏళ్లుగా పెరుగుదలకు నోచుకోని కాంట్రాక్టు కార్మికుల వేతనాలు



యర్రగుంట్ల మేజర్ న్యూస్ : ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో 2012 లో కాంట్రాక్టు కార్మికుల వేతనా లను పెంపుదల చేస్తూ జి .ఓ 11 ను విడుదల చేసారు. ప్రతి 5 ఏళ్ల కు కనీస వేతనాలను పెంపుదల చేయాల్సి ఉండగా 13 ఏళ్ళు గా కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచక పోవడం అన్యాయం అని ఎపి పవర్ ఎంప్లాయిస్ యూని యన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నపూస సుబ్బిరెడ్డి ఈ రోజు రాష్ట్ర సచివాలయములో కార్మిక మంత్రి వాసం శెట్టి శుభాష్ ను కలిసి వినతిపత్రం ఇచ్చారు. రాష్టంలో ని సిమెంట్ పరిశ్రమలు , విద్యుత్ సంస్థలు వివిధ భారీ పరిశ్రమల్లో పనిచేస్తున్న వేలాదిమంది కార్మికుల వేతనాలు జి .ఓ నెం.11 సవరించకపోవడంతో కార్మి కులకు తీవ్రమైన అన్యాయం జరుగుతున్నదని ఆవేదన వ్యక్తం చేసారు. గడచినా 13 ఏళ్లలో మార్కెట్‌లో నిత్యావసర వస్తువుల ధరలు , పిల్లల చదువు, ఆరోగ్య ఖర్చులు చాల దారుణంగా పెరిగాయని అన్నారు.పెరిగిన ధరలతో వస్తున్న వేతనాలు ఈ మాత్రము సరిపడక కార్మికుల కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాయని మంత్రి దృష్టికి తెచ్చారు . కనీసం మీరైనా స్పందించి కనీస వేతనాల జి .ఓ 11 ను సవరించి వేతనాలు పెంపుదలకు చర్యలు తీసుకోవాలని కోరారు .కనీస వేతనాలను పెంపుదల చేయడం వలన ప్రభుత్వానికి ఎలాంటి ఆర్థిక భారం ఉండదని ఎందుకంటే అధిక శాతం కార్మికులు ప్రవేటు పరిశ్రమల్లో పనిచేస్తూ జి .ఓ 11 కింద కనీస వేతనాలు పొందుతున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు పది ఏళ్ళకొకసారి వేతన సవరణ జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఐదు ఏళ్ళకొకసారి వేతన సవరణ ఉంటుందని కానీ కాంట్రాక్టు కార్మికులకు మాత్రము 13 ఏళ్ళ అయినా వేతనాలు పెరుగుదలకు నోచుకోకపోవడం దారుణమని మంత్రి దృష్టికి తెచ్చారు . 2017 సంవత్సరము లో జి .ఓ 11 సవరించడానికి కార్మి కుల వేతనాలను 15 శాతం మేర పెంచడానికి అప్పటి లేబర్ కమీషనర్ ప్రతిపాదనలు పంపించిన ప్రభుత్వము వద్ద అది ఆగిపోయిందని అన్నారు. దీనికి స్పందించిన కార్మిక మంత్రి సుభాష్ మాట్లాడుతూ ఈ విషయం మీద పరిశ్రమల యజమానులతో చర్చించి,ముఖ్య మంత్రి తో సమావేశం పెట్టి కార్మికుల కనీస వేతనాల పెంపుదల మీద త్వరలో సానుకూలమైన నిర్ణయం తీసుకొంటామని హామీ ఇచ్చారు.మంత్రి ని కలిసిన వారిలో మోహన్ రావు , గంగయ్య , షంషేర్ వల్లి రాజులు ఉన్నారు .

## చిరు ఉద్యోగులపై రాజకీయ వేధింపులు తగదు : సిపిఐ




జమ్మలమడుగు,మేజర్‌న్యూస్: ప్రభుత్వాలు మారినప్పుడల్లా చిరు ఉద్యోగులపై రాజకీయ వేధింపులకు గురి చేయడం సరైన పద్ధతి కాదని సిపిఐ జమ్మలమడుగు కార్యదర్శి ప్రసాద్ అన్నారు స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టి అనంతరం సిడిపిఓ రాజేశ్వరి దేవి కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వాలు మారినప్పుడల్లా ఆశ అంగన్వాడి మధ్యాహ్న భోజనం కార్మికులపై గ్రామాలలో పట్టణాలలో రాజకీయ వేధింపులు అధికమయ్యాయి అని వారు ఆవేదన వ్యక్తం చేశారు చాలీసాలని జీతాలతో అనేక సంవత్సరాల నుంచి ప్రజలకు సేవ చేస్తున్నటువంటి కార్మికులపై రాజకీయ వేధింపులు సరైన పద్ధతి కాదని వారన్నారు ప్రస్తుత ప్రభుత్వం చిరు ఉద్యోగుల పట్ల సానుభూతితో వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కృష్ణయ్య వెంకటరమణ మధు రాంప్రసాద్ చంద్ర కే వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## మానవత ఆధ్వర్యంలో ప్రపంచ శాంతి ర్యాలీ




పులివెందుల మేజర్‌న్యూస్ : మానవత స్వచ్ఛంద సంస్థపులివెందుల వారు మంగళవారం ప్రపంచశాంతి కోసం శాంతి ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో భాగంగా ముందుగా గాంధీ విగ్రహానికి పూల మాల వేసి ర్యాలీ ప్రారంభించడం జరిగింది.శాంతి ర్యాలీ లో మానవత గౌరవ డైరెక్టర్ నరెడ్డి శివప్రకాష్ రెడ్డి,పులివెందుల మునిసిపల్ చైర్మన్ డా "వరప్రసాద్,పులివెందులయస్. ఐ, నారాయణ,%శ్రీ%,మరియు మానవత చైర్మన్ డి. వి. కొండారెడ్డి,కన్వీనర్ బి.వి. క్రిష్ణారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు సి. కృష్ణారెడ్డి, మానవత ప్రెసిడెంట్ జయరాజ్,కోశాధికారిహరిచంద్రా రెడ్డి, కార్యవర్గ సభ్యులు, సభ్యులు,ప్రభుత్వపాఠశాల,అహోబిలాపురం విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.విద్యార్థుల చేత, ప్రపంచం శాంతి కోసం ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.

## వసతి గృహాలను సందర్శించిన మహిళా ఎస్పైలు



కడప క్రైమ్ మేజర్‌న్యూస్: కడప నగరంలోని కళాశాల విద్యార్థినుల ప్రైవేట్, వర్కింగ్ ఉమెన్స్ హాస్టళ్లను మంగళవారం సాయంత్రం మహిళా ఎస్.ఐలు జ్యోతి, లక్ష్మి, శాంతమ్మ, హైమావతి,నస్రీన్, మహిళా పోలీసు సిబ్బంది సందర్శించారు. ప్రాంతాల నుండి వచ్చి ఉన్నత విద్య, ఉద్యోగ నిమి త్తం ఉంటున్న మహిళలు, విద్యార్థినుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కళాశాలలో, లేదా ఉద్యోగం చేస్తున్న కార్యాలయంలో ఏమైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని, అన్ని వేళలా అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు.

## భారత దేశాన్ని ప్రగతి పథంలో నడిపిన ప్రధాని రాజీవ్ గాంధీ



కడప, 20మేజర్‌న్యూస్: దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ భారత దేశంలో టెక్నా లజీ, కమ్యూనికేషన్ రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొ చ్చారని కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు వై విష్ణు ప్రీతం రెడ్డి అన్నారు మంగళవారం నగరం లోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజీ గాంధీ 80వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహిం చారు ఈ విష్ణు ప్రీతం రెడ్డి మాట్లాడుతూ జవహర్లాల్ నెహ్రూ మనవడు, ఇం దిరా గాంధీ పెద్ద కుమారుడు అయిన రాజీవ్ గాంధీ చిన్ననాటి నుండి ఎంతో సున్ని తమైన, సహజమైన వ్యక్తిగా ఎదిగారని చెప్పారు చదువులపట్ల ఉన్న ఆసక్తితో రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ కేంబ్రిడ్జ్లో చదువుకున్నారని తెలి పారు విమాన యానంపై మక్కువతో పైలట్ గా ఉద్యోగం చేశారని చెప్పారు రాజకీయాలకు దూరంగా ఉండాలనుకున్న ఆయన 1980లో తన తమ్ముడు సంజయ్ గాంధీ అనుకోకుండా జరిగిన ప్రమాదంలో మరణించడంతో, రాజీవ్ గాంధీ రాజకీయాల్లోకి అడుగుపెట్టారని చెప్పారు. 1984లో, ఇందిరా గాంధీ మరణం తరువాత, భారత దేశ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించారని మంచి పరిపాలన దక్షత కలిగిన ప్రధాని గా ప్రపంచ దేశాల్లో పేరు తెచ్చుకున్నారని తెలిపారు. టెక్నాలజీ, కమ్యూనికేషన్ రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొ చ్చి భారత దేశాన్ని ఎంతో అభివృద్ధి చేశారని చెప్పారు. అంతే కాకుండా యువతను ప్రోత్సహించడం, దేశాభివృద్ధికి ముందడుగు వేయడం వంటి ఎన్నో మంచి పనులు చేశా రన్నారని కొనియాడారు 1989 వరకు ప్రధానిగా కొనసాగిన ఆయన, 1991లో అనుకోకుండా ఉగ్రవాదుల చేతుల్లో మర ణించారని ఆవేదన వ్యక్తంచేశారు రాజీవ్ గాంధీ యు వనాయకుడిగా భారత దేశానికి ఎన్నో సేవలు అందించి, చరిత్రలో చిరస్థాయిగా నిలిచారన్నారని కొని యాడారు ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు పఠాన్ మొహమ్మద్ అలీ ఖాన్, మామిళ్ల నరసింహులు, మామిళ్ల బాబు, విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు

## మహిళ హత్య కేసులో నాగరాజుకు జీవిత ఖైదు



కడప క్రైమ్ మేజర్ న్యూస్: కడప జిల్లా చెన్నూరు పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు న్నర సంవత్సరాల క్రితం జరిగిన మహిళ హత్య కేసులో ముద్దాయి బోయ నాగరాజు (36) కు యావజ్జీవ కారాగార శిక్ష, రూ.వెయ్యి జరిమానా కడప ఫ్యామిలీ కోర్టు, 6వ ఏ.డి.జె కోర్టు గౌ. జడ్జి షేక్ ఇంతియాజ్ అహమద్ మంగ ళవారం తీర్పు ఇచ్చారు. చెన్నూరు సి.ఐఆర్.పురుషోత్తమ రాజు కేసు వివరాలు వెల్లడించారు. చెన్నూరు మండలం కొండపేటకు చెందిన హతురాలు కసువ జ్యోతి (26) భర్త రంగ నాయకులు, ముద్దాయి బోయ నాగరాజు అనంతపురం జిల్లా వడియంపేట లోని శెనక్కాయల మిల్లులో పనిచేస్తున్న సమయంలో ముద్దాయితో పరిచయం ఏర్పడి సన్నిహితంగా ఉండేవారు. ఈ విషయం పై హతురాలి భర్త, తల్లి వారిని మందలించారు. ఈ క్రమంలో భర్తకు, హతురాలు జ్యోతికి గొడవలు జరుగుతున్న నేపథ్యంలో అనంతపురం నుండి కొండపేటకు వచ్చి నివసిస్తోంది. ఈ క్రమంలో ముద్దాయి బోయ నాగరాజు తరచూ కొండపేట కు వచ్చి వెళ్తూ ఉండేవాడు. హతురాలు ప్రతిసారి జ్యోతి తన వద్దకు రమ్మని, తనతో ఉండమని ముద్దాయిని విసిగిస్తూ ఉండేది. ఒక వైపు హతురాలి వద్దకు వెళ్లేందుకు అప్పులు చేయడం, సొంత కుటుంబానికి పూర్తిగా దూరమ వుతున్నాననే కారణంతో జ్యోతిని అడ్డు తొలగించుకుంటే తన భార్య, పిల్లలతో కలిసి ఉండవచ్చునని భావించాడు. ఈ నేపథ్యంలో 17.02.2022 న మధ్యాహ్నం సమయంలో కొండపేటలో ఉంటున్న హతురాలిని చంపాలనే ఉద్దేశ్యంతో గొంతుపట్టుకుని బీరువా కు అదిమిపెట్టి గట్టిగా గొంతు పిసికి, దిండును ముఖంపై పది నిముషాలపాటు అదిమిపెట్టి హత్య చేసాడు. హత్య చేసిన తర్వాత హతురాలి ఇంటిలోని బీరువాలో ఉన్న రూ. 5,500 నగదు, జత బంగారు కమ్మలు, బంగారు గిన్నె బొట్టును దొంగిలించిన నేరం రుజువు కావడంతో కడప ఫ్యామిలీ కోర్టు మరియు 6 వ ఏ.డి.జె కోర్టు జడ్జి గారు శ్రీ షేక్ ఇంతియాజ్ అహమద్ గారు యావజ్జీవ కారాగార శిక్ష, రూ.వెయ్యి జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరపున ఏ.పి.పి డి.ప్రతాప్ కుమార్ రెడ్డి వాదనలు వినిపించారు. కేవలం 45 రోజుల్లోనే విచారణ ప్రక్రి య వేగవంతంగా జరిగేలా సమర్థంగా వాదించారు. సాక్ష్యాధారాలతో ముద్దా యికి శిక్ష పడేలా కృషిచేసిన ఏ.పి.పి ప్రతాప్ కుమార్ రెడ్డి, అప్పటి చెన్నూరు సి.ఐ ఎస్.మహమ్మద్ అలీ, ప్రస్తుత సి.ఐ ఆర్.పురుషోత్తమ రాజు , చెన్నూరు కోర్టు సిబ్బందిని ఎస్.పి వి.హర్షవర్ధన్ రాజు అభినందించారు.

## బార్లపల్లె వద్ద భారీగా ఇసుక డంపింగ్

### ఇసుక డంపింగ్ ప్రదేశాన్ని పరిశీలించిన తహసిల్దార్ ఖాజాబీ



మదనపల్లె రూరల్, మేజర్ న్యూస్ : మైనింగ్ మాఫియా అక్రమంగా డంప్ చేసిన ఇసుక ప్రదే శాన్ని మదనపల్లె తహసిల్దార్ ఖాజాబీ మంగళవారం పరిశీలిం చారు. మదనపల్లె మండలం, బార్ల పల్లె సమీపంలోని పాత మిట్స్ కాలేజీ భవనం వెనకాల వివాదంలో ఉన్న స్థలంలో మైనింగ్ మాఫియా ఇసుక డంప్ చేసిన విషయాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు బయట పెట్టారు. ఈ విషయాన్ని నేరుగా కలెక్టర్ జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన జాయింట్ కలెక్టర్ మదనపల్లె సబ్‌కలెక్టరుకు సమాచారం ఇచ్చారు.సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్ ఆదేశాలతో తహశీల్దారు ఖాజాబీ ఉదయాన్నే సంఘటనా స్థలానికి చేరు కున్నారు. తాలూకా సిఐ కళా వెంకట రమ ణకు సమాచారం ఇచ్చి ఇసుక తరలిపోకుండా బందోబస్తు ఏర్పాటు చేయించారు. ఈ ప్రాంతంలో ఇసుకను ఎవరు డంపు చేశారో, స్థలం ఎవరిదో కనుక్కొని నివేదిక ఇవ్వాలని వేంపల్లి వీఆర్వో కరుణానిధికి తహసిల్దార్ ఆదేశాలు ఇచ్చారు. దీంతో కరుణానిధి ఇసుక డంపు చేసిన వారి వివరాలు సేకరించే పనిలో పడ్డారు.ఈ విషయమై తహసిల్దార్ ఖాజాబీని వివరణ కోరగా అక్రమంగా డంప్ చేసిన ఇసుకను సీజ్ చేశామన్నారు. ఎవరైనా సరే అక్రమ మైనింగుకు పాల్పడిన, ఇసుక,మట్టి తరలించిన కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎక్కడైనా ఇసుక, మట్టి డంపింగులు ఉంటే తమకు సమాచారం ఇవ్వాలని తెలియజేశారు. ఇసుక డంప్ చేసిన వారిపై కేసులు నమోదు చేసి,వాహనాలను సీజ్ చేస్తామన్నారు.

## మదనపల్లి డివిజన్ కన్స్యూమర్ ఫోరమ్ ఏర్పాటు



మదనపల్లి, మేజర్ న్యూస్: మదనపల్లిలో మంగళవారం రాయ లసీమ జోన్ కన్స్యూమర్ ఫోరమ్ మదనపల్లి డివిజన్ అధ్య క్షులుగా జి. వెంకటరమణ, ఉపాధ్యక్షులుగా గుర్రం. కృష్ణమూర్తి, డివిజన్ కార్య దర్శిగా డి.ఎస్. లక్ష్మీపతి నియమి తులయ్యారు. మంగళవారం మద నపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్‌ని కలిసి, సన్మానము చేసారు. వినియోగదారుల హక్కు కాపాడాలని, వినియోగదారుల రాయితీలు, పాఠశాలలో డ్రాప్ ఔట్స్, గంజాయి, ట్రాఫిక్ సమస్యలు మొదలైన వాటిపైన చర్చించి, వాటి సమస్యలు గుర్తించి, సమస్యలపై చర్చించి చిత్తశుద్ధితో బాధ్యతలు నిర్వర్తిస్తామని తెలియ చేసారు.

## నగదు చోరీ

సుండుపల్లె మేజర్ న్యూస్ సుండుపల్లె ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు వెనుక భాగం కార్తికేయ నగర్ లో ఇంట్లో దొంగతనం జరిగినట్లు బాధితులు ఫిర్యాదు చేసినట్లు రాయచోటి రూరల్ సీఐ తులసి రామ్ తెలిపారు. ఈనెల 13వ తేదీన తణుకు అంజనమ్మ చంద్రశేఖర్ దంపతులు బెంగళూరు లో తమ బంధువులు వరలక్ష్మి వ్రతం చేస్తున్నారని వెళ్లారు. ఇంటిలో ఎవరూ లేకపోవడంతో దొంగతనం జరిగినట్లు సోమవారం రాత్రి ఇంటి పక్కన ఉంటున్న వారు గుర్తించి ఫోన్ ద్వారా సమాచారం బాధితులకు తెలియజేశా రన్నారు. ఈ మేరకు బాధితురాలు అంజనమ్మ ఇచ్చిన సమాచారం మేరకు డాగ్ స్క్వాడ్, క్లూజ్ టీమ్‌తో తనిఖీ చేయడం జరిగిందన్నారు. ఎస్సై శ్రీని వాసులు కేసు నమోదు చేశారు. కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకటరమణ, హెడ్ కానిస్టేబుల్ బి.డి నాయక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అద్వితీయ విజయం

## - ఎమ్మెల్యే షాజహాన్ బాషా వెల్లడి

మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : మదనపల్లి పట్టణంలో మూడు రోజుల పాటు అట్టహాసంగా నిర్వహించిన ముందస్తు 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను జయప్రదం చేసిన ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే షాజహాన్ బాషా ధన్య వాదాలు చెప్పారు. మంగళవారం పట్టణంలోని స్థానిక జ్ఞానాంబిక డిగ్రీ కళా శాల నందు దాతలకు, వేడుకలు విజయవంతం కావడానికి సహకరించిన పాఠ శాలలు, కళాశాలల కరస్పాండెంట్లు, పార్టీ నాయకులను శాలువ, జ్ఞాపికతో సన్మానించారు. జ్ఞానాంబిక డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ రాటకొండ గురు ప్రసాద్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఎం.షాజహాన్‌బాషా అధ్యక్షతన జరిగిన కార్య క్రమానికి స్వాతంత్ర దినోత్సవ వేడుకల కన్వీనర్లు డాక్టర్ ఎన్.సేతు, వెంకటరెడ్డి కళాశాలల అధినేత వెంకటరెడ్డి, మాజీ టౌన్ బ్యాంక్ చైర్మన్ నాదెళ్ల విద్యాసాగర్ తదితరులు హాజరు కావడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఏంతో కష్టపడి విజయ వంతం చేసిన ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు కళాశాలల యాజమాన్యాలకు, కార్యక్రమంలో భాగస్వాములైన ఇతర సంఘాలకు,పార్టీ నాయకులకు పేరు పేరునా అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. వచ్చే స్వాతంత్ర దినోత్సవ వేడుకలను మరింత ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, ఈ వేడుకలకు ప్రము ఖ సంగీత దర్శకులు ఏఆర్ రెహమాన్‌ను ఆహ్వానిస్తామని ప్రకటించారు. స్వల్ప వ్యవధి ఉన్నప్పటికీ ముందస్తు స్వాతంత్ర సంబరాలను దిగ్విజయంగా నిర్వహించి సమాజానికి ఆదర్శంగా నిలిచామన్నారు.త్వరలోనే వయినాడ్ వరద బాధితులకు అండగా నిలుస్తూ నిత్యావసర సరకులు అందిస్తామని ప్రకటించారు. అనంతరం ఈ వేడుకలకు ప్రత్యక్షంగా పరోక్షంగా సహాయ సహకా రాలతోపాటు ఆర్థికంగా విరాళాలు అందించి అండగా నిలిచిన దాతలకు పాఠ శాలలు, కళాశాలలు, వ్యాపార సంస్థల ప్రతినిధులకు దుశ్యాలువ జ్ఞాపికలతో సన్మానించారు. కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు,అపుస్మా జిల్లా అధ్యక్షులు రఘు నాథ్ రెడ్డి, విజయభారతి స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.సేతు, విద్యోదయ శ్రీనివా సులు నాయుడు, గౌతమ్ స్కూల్ కరస్పాండెంట్ లక్ష్మీ నారాయణ, వివేకానంద కృష్ణప్ప,మదనపల్లి జూనియర్ కాలేజ్ మహేశ్వర్ రెడ్డి, శ్రీసాయి చైతన్య జూనియర్ కళాశాల నిర్మల్ కుమార్ రెడ్డితోపాటు పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## మానవతా ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ





చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం ప్రజల కోసం ముఖ్యంగా పేదవారి కోసం అహర్నిశల కార్యక్రమాల్లో చేపడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాంతాలలో విస్తరించి ఎంతో గొప్ప సేవా సంస్థగా పేరు పొందిన మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆవిర్భావం రోజున చిట్వేలి శాఖ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి శాంతి ర్యాలీని చేయడం జరిగింది ప్రపంచంలోని మానవులందరూ కూడా ఒకరికి ఒకరు సహకరించుకుని అందరూ కూడా ఎలాంటి హింసాయితా పద్ధతులు పాటించకుండా శాంతికి సహకరించాలని వారి కోరారు ప్రస్తుత సమాజంలో మార్పు రావాలని శాంతి ఏర్పాటు కోసం తమ సంస్థ ప్రజలలో చైతన్యం తీసుకు రావడానికి అనేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని శాంతి గొప్పతనం తెలియజేయడం కోసం ఈరోజు సమస్త ఆవిర్భావం రోజున శాంతి ర్యాలీ చేయడం జరిగిందని చిట్వేలి మానవతా శాఖ సభ్యులు తెలియజేశారు తర్వాత మానవహారం చేశారు. కార్యక్రమంలో మానవతా చిట్వేల్‌శాఖ అధ్యక్షులు సాయి సెక్రటరీ మునిరాజా సురేందర్ రెడ్డి ఉపాధ్యాయులు విశ్వనాథం ప్రసాద్ శ్రీనివాసులు దుర్గరాజు పశువుల రాజశేఖర్ అన్నయ్య రిటైర్ ఉపాధ్యాయులు మానవతా సంస్థలు సభ్యులు రంగారెడ్డి భారీసంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## మండల అధికారులను కలిసిన పార్లమెంటు ఉపాధ్యక్షులు



సుండుపల్లె మేజర్ న్యూస్ సుండుపల్లి మండల కేంద్రంలో మంగళవారం తహసిల్దార్ దైవాదినం, ఎస్సై శ్రీనివాసులును రాజంపేట టిడిపి పార్లమెంటు ఉపాధ్యక్షుడు భగవాన్ సహాయ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారికి దృశ్యాలువాతో సన్మానించి మాట్లాడ మన్నా రు. ప్రజా, రైతు సమస్యల పరిష్కారం కోసం పనిచేయాలని కోరా మన్నారు. కార్య క్రమంలో తెలుగుదేశం పార్టీ మైనార్టీ సీనియర్ నాయకులు చాంద్ భాషా, ఖాజాబీర్, మల్లికార్జున, బాలకృష్ణ నాయుడు పాల్గొన్నారు.

## స్కూల్ బస్సులా... ప్రమాద నిలయాలా

### రోజుకో ప్రమాదంతో బెంబేలెత్తుకున్న తల్లిదండ్రులు తప్పిన పెను ప్రమాదం



పుల్లంపేట, మేజర్ న్యూస్ ఇటీవల స్కూల్ బస్సులు చూస్తే ప్రమాదానికి నిలయాలుగా మారుతున్నాయి. కొద్దిరోజుల కిందట ఓబులవారిపల్లి మండలంలో డ్రైవర్ నిర్లక్ష్యానికి స్కూల్ బస్సు బోల్తా పడి అభం శుభం తెలియని చిన్నారి మృతి చెందడం మరువక ముందే మంగళవారం పుల్లంపేట మండలం కొమ్మన వారి పల్లి వద్ద మరో స్కూల్ బస్సు కరెంటు స్తంభాన్ని ఢీ కొట్టి ఆ విద్యుత్ స్తంభం విరిగి బస్సుపై పడటం తల్లిదండ్రులను కలవర పెడుతోంది. పట్టపగలు ఇలా స్కూల్ బస్సులు ప్రమాదానికి గురవు తుంటే స్కూల్ బస్సుల్లో పిల్లలను పాఠశాలకు పంపించాలంటేనే తల్లిదండ్రులు భయ పడిపోతున్నారు. అసలు పట్ట పగలు కూడా బస్సులను సరిగ్గా నడపని డ్రైవర్లను ఎందుకు స్కూలు యాజమాన్యాలు విధుల్లోకి తీసుకుంటున్నాయో అర్థం కావడం లేదని, అసలు ఈ ప్రమాదాలకు కారణం డ్రైవర్ల నిర్లక్ష్యమా లేక బస్సుల ఫిట్నెస్ బాగాలేదా, లేక ఫీజులు కడితే చాలు విద్యార్థుల ప్రాణాలు ఏమైతే మనకేమీ అని పాఠశాల యాజమాన్యాలు అనుకుంటున్నాయో అర్థం కావడం లేదు కానీ వరుస స్కూల్ బస్సు ప్రమాదాలను చూస్తుంటే అవి స్కూలు బస్సుల లేక ప్రమాదం నిలయాల అర్థం కావడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్కూల్ బస్సులపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి గట్టి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## పరీక్షలను విద్యార్థులు పండుగలా భావించాలి

### – ప్రముఖ మానసిక శాస్త్రవేత్త ఎం.రాధాకృష్ణ



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : మనలోని లోపాలను గుర్తించి వాటిని అధిగమించాలని మానసిక శాస్త్రవేత్త రాధాకృష్ణ విద్యార్థులకు సూచించారు. మంగళవారం స్థానిక జ్ఞానాంబిక డిగ్రీ కళాశాలలో కరస్పాండెంట్ రాటకొండ గురుప్రసాద్ అధ్యక్షతన వ్యక్తిత్వ వికాస తరగతులను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాధాకృష్ణ నిజజీవితంలో ఆచరించ వలసిన తీరుతెన్నులు, జ్ఞాపకశక్తి, పుస్తక పఠనం,వ్యక్తి బలాలు,బలహీనతల గురించి తెలుసుకోవాలన్నారు. తరగతి గదులను తరగతి గనులుగా అభి వర్ణించారు. తనలోని లోపాలను వ్యక్తి తెలుసుకోకపోవడమే పెద్ద లోపమని గుర్తు చేశారు. పరీక్షలను పండుగ రోజులుగా భావించాలని ఉద్ఘాటించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రమాదేవి అభిప్రాయపడ్డారు.

## సమాజంలో చక్కటి విలువలు నెలకొల్పడమే లక్ష్యం

**మానవత వ్యవస్థాపకుడు రామచంద్రారెడ్డి**




వేంపల్లె మేజర్‌న్యూస్: సమాజంలో చక్కటి విలువలు నెలకొల్పడమే మానవత సంస్థ లక్ష్యమని వ్యవస్థాపకుడు రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వేంపల్లెలోని ఆయా పాఠశాలల విద్యార్థులు మానవత ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ నిర్వహించారు. శ్రీచైతన్య, ఉషాకిరణ్, శ్లోకా పాఠశాలల విద్యార్థులు, కరస్పాండెంట్‌లు బి.చక్రపాణి రెడ్డి, బిఎస్ రమణారెడ్డి, బి.నవనీశ్వర్‌రెడ్డిలు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. ముందుగా వేంపల్లె సీఐ ఏ.సురేష్ రెడ్డి శాంతి ర్యాలీని ప్రారంభించారు. కులమతాలకు అతీతంగా సర్వమానవాళీ స్వేచ్ఛా స్వాతంత్ర్యాలతో జీవించాలని కోరుతూ మానవత సంస్థ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం శాంతి వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు వ్యవస్థాపకుడు రామచంద్రారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మానవత కేంద్ర నియంత్రణ కమిటీ డైరెక్టర్ రామాంజులరెడ్డి, రిజినల్ డైరెక్టర్ బాలాజీ, అధ్యక్షుడు పోతిరెడ్డి శ్రావణ్, ఉపాధ్యక్షుడు డాక్టర్ యోగిస్వర్ బాబు, కోశాధికారి శ్రీకళ, అరుణ్, శశి, గంగయ్య, డాక్టర్ రాజారాం, డాక్టర్ రంగయ్య, రామమునిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లింగాల హైస్కూల్ ఆవరణంలో చెట్లు తొలగించిన పోలీస్ బృందం



లింగాల, మేజర్‌న్యూస్: కడప జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు లింగాల మండలం ఎస్సై మధుసూదన్ రావు ఆధ్వర్యంలో లింగాల జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణంలో పెరిగిపోయిన పిచ్చి మొక్కలు, ముళ్ళ పొదలను, బిసి హాస్టల్, ఆవరణంలో ఉన్న కంప చెట్లను, మరియు చెత్తాచెదారాన్ని, లింగాల ఎస్సై మధుసూదన రావు వారి బృందముతో తొలగించడం జరిగిందని ఆయన అన్నారు. లింగాల ఎస్ఐ మధుసూదన్ రావు మాట్లాడుతూ మన లింగాల మండల పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలన్నదే మనందరి ధ్యేయమని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడమే మనందరి బాధ్యత అని ఇలా మేమే కాదు ప్రతి ఒక్కరూ విద్యార్థులు అయితే ఏమి, ప్రజలు అయితే ఏమి, ఉపాధ్యాయులు అయితే మీ, ఇలా ఎవరైనా మన పరిసరాల ప్రాంతాలను మనమే శుభ్రపరచుకోవడం మంచిదని ఆయన వివరించారు. లింగాల మండల ప్రజలు, ఎస్సై మాధవరావుకు మరియు వారి పోలీస్ బృందానికి, టీచర్లకు,కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సుధా ప్రసాద్, హోంగార్డ్ కుమార్ నాయక్, రమణప్ప, టీచర్లు,విద్యార్థులు, పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం చట్టనిత్యా నేరం



యర్రగుంట్ల మేజర్ న్యూస్ : బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించే ప్రాంతాలు అయినా ప్రభుత్వ మద్యం దుకాణాల వద్ద , జనివాసమైన ప్రాంతాలలో పంచాయతీ వర్కర్ల సహాయంతో మంగళవారం శుభ్రం చేయించారు. కావున కలమల్ల స్టేషన్ పరిధిలో ప్రజలందరికీ తెలియడం ఏమనగా బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించి సాధన ప్రజలకు ఇబ్బంది కలిగించిన ఎడల చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోబడుతుందని ఎస్ఐ తిమోతి తెలిపారు.

## కోల్‌కతా మహిళా డాక్టర్ మానభంగం హత్య కేసులో న్యాయం కావాలి

**సుప్రీం జోక్యం లేకపోతే కోల్‌కతా కేసు ముగిసిపోయేది.**
**బీమా ఉద్యోగుల సంఘం డివిజన్ ప్రధాన కార్యదర్శి రఘునాథ రెడ్డి,**
**మహిళా కన్వీనర్ అమీనా పర్వీన్**



కడప అగ్రికల్చర్, మేజర్ న్యూస్ : ఆగస్టు 8న దేశాన్ని దిగ్భ్రాంతికి గురి చేసేలా కోల్కతా ఆర్జీ కార్ హాస్పిటల్ లో మహిళా డాక్టర్ మానభంగం, హత్య దిగ్భ్రాంతికరమని కడప లిడివిజన్ ప్రధాన కార్యదర్శి రఘునాథ రెడ్డి అన్నారు. మహిళా కన్వీనర్ అమీనా పర్వీన్‌లి అన్నారు. డివిజన్ అధ్యక్షుడు అవధాన శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన నిరసన క్యాండిల్ ప్రదర్శనలోలి వారు మాట్లాడుతూ కేవలం కలకత్తా హైకోర్టు ఆదేశం వల్లనే సిబిఐ రంగంలోకి ప్రవేశించిందని, సుప్రీంకోర్టు సుమోటో గా కేసు నమోదు చేశాకనే ఇప్పుడు కేసులో కొత్త కోణాలు బయటపడుతున్నాయని అన్నారు. మమతా బెనర్జీ ప్రభుత్వం దోషుల్ని కాపాడుకునేందుకు తన రాజకీయ బలాన్ని అంతా ప్రయోగించడం, రాహుల్ గాంధీ ఈ అంశంపై మాట్లాడడానికి ఆసక్తి చూపకపోవడం, బెంగాల్ ప్రభుత్వం తరపున ప్రఖ్యాత న్యాయవాది కపిల్ సిబాల్ రంగంలో ఉండడం బాధిత కుటుంబానికి న్యాయం జరగడంలో ఆటంకం అవుతున్నదని అన్నారు. పని ప్రదేశంలో భద్రత లేకపోవడం అంటే మహిళల సమానత్వం పట్ల బాధ్యత లేకపోవడమేనని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డివై చంద్ర చూడ్ వ్యాఖ్యానించడం కీలకమని అన్నారు. మహిళా డాక్టర్ల భద్రతపై నివేదిక సమర్పించడం కోసం సుప్రీంకోర్టు ఒక నేషనల్ టాస్క్ ఫోర్స్ ను నియమించడం స్వాగతించదగ్గ చర్య అని అన్నారు. ఇప్పటికైనా రాజకీయాలకతీతంగా కోల్కత్తా మహిళా డాక్టర్ సామూహిక మానభంగం, హత్య కేసులో దోషుల్ని, వారి వెనుక ఉన్న డ్రగ్ రాకెట్, సెక్స్ రాకెట్ లను వెలికి తీసే ప్రయత్నానికి పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సహకరించాలని డిమాండ్ చేశారు. ఈ కొవ్వొత్తుల నిరసన ప్రదర్శన కార్యక్రమంలో యూనియన్ నాయకులు అక్బర్ బాషా, సుధీకర్, వారిజాతమ్మ, వసుప్రద శ్రీవాణి, పద్మజాలత, శ్రీకృష్ణ, కెసిఎస్ రాజు, కుమార్, అప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి గ్రామ ప్రజలే సమిష్టిగా కృషి చేయాలి..!

**(మొదటి పేజీ తరువాయి)**

చెర్లోపల్లె గ్రామ పంచాయతీలో జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా గ్రామంలో మౌలిక సదుపాయాలను కల్పించుకునే ఉద్దేశ్యంతో గ్రామంలో ప్రతీ కుటుంబానికి 100 రోజుల ఉపాధి హామీ పనిని కల్పించడం జరుగుతోందన్నారు. గ్రామంలో మౌలిక సదుపాయల్లో భాగంగా.. రూ.20 లక్షలతో సీసీ రోడ్డు పనులు నిర్వహించడం జరుగుతోందని, అంతేకాకుండా.. చెర్లోపల్లె పంచాయతీకి దాదాపు 2 కోట్లతో పలు మౌలిక అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రతిపాదనలు రూపొందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఓ ప్రభాకర్ రెడ్డి, డ్వామా పీడి జోయల్ విజయ్ కుమార్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ఏడుకొండలు, ఆర్డబ్ల్యూఎస్ డీఈ మురళి, పీఆర్ ఏఈ సుబ్బయ్య, తాహసిల్దార్ అనురాధ, ఎంపీడీవో జగన్మోహన్, టెక్నీకల్ అసిస్టెంట్ వెంకటేశ్వరమ్మ, డ్వామా, గ్రామ సచివాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు కలసపాడు మండల సర్వసభ్య సమావేశం

కలసపాడు మేజర్ న్యూస్: కలసపాడు మండలం పరిషత్ కార్యాలయం నందు బుధవారం ఉదయం 10 . 30 గంటలకు మండల సర్వసభ్య సమావేశం ఏర్పాటుచేయడమైనదనీ మండల అభివృద్ధి అధికారి మహబూబ్బి తెలిపారు. ఈ సమావేశం మండల పరిషత్ సభభావనం నందు కలసపాడు మండలాధ్యక్షులు బోధన బోయిన నిర్మలాదేవిగారి అధ్యక్షతన జరుగును,కాబట్టి మండల సర్వసభ్య సమావేశం నకు మండలము లోని ప్రభుత్వ అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు ఎంపిటీసీ లు సర్పంచులు కోఆప్షన్ మేంబర్ , మరియు ప్రభుత్వ శాఖల కు సంబందించిన అధికారులు తమ శాఖ కు సంబందించిన వివరాలు రికార్ధులతో తప్పక హాజరు కావలసినది గా కోరడమైనది. ప్రతి ఒక్కరూ సమయపాలన పాటించాలి.

## ఈనెల 21 జరిగే భారత్ బంద్‌ను జయప్రదం చేయండి

**ఆర్‌విపిఎస్ రాష్ట్ర కార్యదర్శి కేసీ.పాములేటి**



జమ్మలమడుగు మేజర్‌న్యూస్ : జమ్మలమడుగు లోని అతిధి గృహాలో రాయలసీమ విద్యార్థి పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి కేసీ పాములేటి విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు అయిన పుడు నుండి దేశంలోని మణిపూర్ లో జరిగిన అల్లరిల్లో మరియు పశ్చిమ బెంగాల్‌లో జరిగిన డాక్టర్ హత్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీయే కూటమి అధికారం లోకి వచ్చానప్పటి నుండి రాష్ట్ర మొత్తం దహనకాండ మారిపోతుంది దేశంలో రాష్ట్రంలో మహిళాలకు రక్షణ లేకుండా పోతుంది అని అన్నారు కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు నుండి దేశం ఎటు పోతుందో ప్రజలు భయభ్రాంతులకు గురి అవుతున్నారు. ఇది ఇలాగే కొనసాగితే తీవ్ర స్థాయి లో ఉద్యమం చేస్తామని అయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌విపిఎస్ నాయకులు సతీష్ రెడ్డి, ఏలియా, బాషా పాల్గొన్నారు.

## సీఐని మర్యాదపూర్వకంగా కలిసిన టీడీపీ నాయకులు



చెన్నూరు, మేజర్‌న్యూస్ : చెన్నూరు పోలీస్ స్టేషన్లో ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన సర్కిల్ ఇన్స్పెక్టర్ అర్. పురుషోత్తం రాజును మంగళవారం రామనపల్లి టీడీపీ నాయకులు చెన్నూరు క్లస్టర్ ఇంచార్జ్ వెంకట సుబ్బారెడ్డి (బుజ్జన్న), బిసి సెల్ అధికార ప్రతినిధి వేల్పుల సుబ్రహ్మణ్యం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు సీఐని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అల్లాడు రాజశేఖర్ రెడ్డి,చెన్నూరు మండల ఐటీడీపి ఛాంపియన్ యమల మణికంఠ,బీసీ నాయకులు బడి గింజల మురళిలు ఉన్నారు.

## ప్రపంచ దోమల దినోత్సవం



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్: దోమ కాటు ఆరోగ్యానికి చేటు దోమల నివారణ చర్యలు పాటిద్దాం -ఆరోగ్యకర సమాజంనకు పాటుపడదాం అని మంగళవారం ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా కామనూరు పీహెచ్ సీ వైద్యాధికారి డా హనీఫ్ బాబా పేర్కొన్నారు.డాక్టర్ సర్ రోనాల్డ్ రాస్ 1857-1932 ఆడ అనా ఫిలేస్ దోమ వలన మలేరియా వ్యాధి మానవులకు వ్యాపిస్తుందని 1897 ఆగష్టు 20 వ తేదిన కనుగొనడం వలన ఆ మహనీయుని గుర్తు చేసుకుంటూ మం గళవారం దోమల దినోత్సవంగా జరుపుకుంటారు..కామనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ జీ. హనీఫ్ బాబా ఆధ్వర్యంలో సూపర్ వైజర్ బి ఏ వర ప్రసాద్ ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా,ప్రజలకు ర్యాలీ ద్వారా పరిసరాలలో, చుట్టుప్రక్కల మురికి నీళ్లు, చెత్తాచెదారం లేకుండా, పరిశుభ్రంగా, ఉంచుకోవాలని, అలాగే, ప్రతి శుక్రవారం, డ్రై డే ఫ్రైడే పాటించాలని, దోమతెరలు వాడాలని జ్వరాలు (మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా బోధకాలు వ్యాధి) వంటివి రాకోకుండా ఆరోగ్యం కాపాడుకోవాలీ. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ కృష్ణమ్మ, సూపెర్వైసోర్, బి. ఏ వర ప్రసాద్ ప హెల్త్ అసిస్టెంట్స్ సుబ్బయ్య చంద్ర శేఖర్ సీ హెచ్ ఓ శిరీష గంగ తులసి , ఏ యన్ ఎం ఉమా రాణి గాయత్రి ఆశాలు వరలక్ష్మి, శివ జ్యోతి, భాగ్యమ్మ, కరుణామణి. చెంచమ్మ, సాలమ్మ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనదారులు నిబంధనలు పాటించాలి

## - వన్‌టౌన్ సిఐ చాంద్‌బాషా సూచనలు



మదనపల్లె,మేజర్ న్యూస్ : సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ప్రజలకు వన్ టౌన్ సిఐ చాంద్ బాషా సూచనలు చేశారు.ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు,అడిషనల్ ఎస్పీ రాజ్ కమల్,మదనపల్లి డి.ఎస్.పి కొండయ్య నాయుడు ఆదేశాల మేరకు ప్రతి శని,ఆదివారాల్లో ద్విచక్ర వాహనదారులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు.ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించి, సురక్షితంగా గమ్యస్థానాలని చేరాలన్నారు. తల్లిదండ్రులు పదవ తరగతి, ఇంటర్మీడియట్ చదువుతున్న తమ పిల్లలకు ద్విచక్ర వాహనాలు ఇవ్వడం ద్వారా అనేక ఇబ్బందులు ఎదురవుతాయన్నా రు. వారికి నిబంధనలు తెలియకపోవడం, మితిమీరిన వేగంతో వాహనాలు నడపడం ద్వారా ప్రమాదాలకు గురయ్యే అవకాశాలు ఎక్కువన్నారు.ఆ ప్రమాదాల్లో ప్రాణాలు పోయినా,వికలత్వం ఏర్పడిన ఆయా కుటుంబాలలో తీవ్ర విషాదం ఉంటే అవకాశం ఉందన్నారు.18 సంవత్సరాలు పైబడిన లైసెన్స్ కలిగిన వారు మాత్రమే ద్విచక్ర వాహనాలు నడపాలన్నారు. పోలీస్ శాఖ సూచనలు పాటించి ప్రమాదాల నివారణకు ద్విచక్ర వాహనదా రులు సహకరించాలని కోరారు.నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా వ్యవహ రిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# దేశఅభివృద్ధికి రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయం



మదనపల్లెటౌన్,మేజర్ న్యూస్: దేశంకోసం ప్రాణాలు అర్పించిన మహోన్నత నాయకుడు దివంగత ప్రధాని, భారతరత్న రాజీవ్ గాంధీ అని మదనపల్లె కాం గ్రెస్ పార్టీ నాయకులు రెడ్డి సాహె బ్ అన్నారు. మంగళవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్బంగా రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ నాలుగు దశాబ్దాల క్రితమే సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రజలకు చేరువ చేయాలాని ఆలోచించిన మహా నాయకుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు. దేశం కోసం ఎంతటి త్యాగాలకైనా సిద్దమనే సందేశం ఇచ్చిన ఘనత గాంధీ కుటుం బానికే చెందిందన్నారు. రాజీవ్‌గాంధీ ఆశయాలను సాధించడం కోసం, ఆయన అందించిన స్ఫూర్తితో ముందుకు సాగుదామని పిలుపు నిచ్చా రు. కేవలం 41ఏళ్ల వయసులోనే దేశ చరిత్రను తిరగ రాస్తూ 414 సీట్లు ప్రధాన మంత్రిగా రాజీవ్‌గాంధీ బాధ్యతలు చేపట్టారని, దేశానికి ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మహిళా వైస్‌ప్రెసిడెంట్ మీనాకుమారి, మైనారిటీ నాయకులు సమీర్, ఈశ్వ రమ్మ, మహబూబ్ ఫీర్, శరత్ కుమార్‌రెడ్డి, కూమార్‌రెడ్డి, ఆర్.నాగరాజు, సోను, అన్వర్ పాల్గొన్నారు.

# వాహనాలు తనిఖీ చేసిన ఎస్ఐ



చిన్నమండెం మేజర్ న్యూస్ మండలంలోని మల్లూరు క్రాస్ రోడ్ వద్ద ఎస్ఐ సుధాకర్ తన సిబ్బం దితో వాహనాలు చనిపోయిన నిర్వహించారు ఈ వాహనాల తనిఖీలు హెల్మెట్ డ్రింక్ అండ్ డ్రైవ్ అతివేగం లైసెన్సు రికార్డులు లేనటువంటి వాహనాలను తనిఖీ చేసి అందులో పది వాహనాలకు జరిమానా విధించినట్లు పోలీసులు తెలిపారు ఈ వాహనాలు తనిఖీలు ఎస్ఐ సుధాకర్ తో పాటు ఏఎస్ఐ రఘురామయ్య హెడ్ కానిస్టేబుల్ నాగేందర్ నాయక్ కానిస్టేబుల్ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు

# భూ కబ్జాదారులకు వదిలేది లేదు

## టిడిపి పార్లమెంటు జిల్లా అధ్యక్షులు జగన్మోహన్ రాజు

స్థానిక టిడిపి పార్లమెంట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 16 నుంచి ప్రారంభం కానున్న భూ సదస్సులు, ఈనెల 23 నుంచి ప్రతి గ్రామంలో ఉపాధి హామీ గ్రామ సభలు నిర్వహిస్తారని. భూ సమస్యలు ఉన్న ప్రతి రైతుకు న్యాయం జరిగే విధంగా ఆఖరికి అక్కడే సమస్య పరిష్కారం అయ్యే విధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చెరువు చెబుతున్నారని. రైతు భూ సదస్సు ద్వారా ఆఖరికి సమస్య పరిష్కారం అవుతాయని. మదనపల్లి ఫైలు దగ్ధం కేసులో ఎవరిని వదిలే ప్రసక్తి లేదని. సిఐడి ప్రక్షాళన చేస్తుందని 1,45,000 ఎకరాలు ఫ్రీ హోల్డ్ లో పెట్టారని ఇవన్నీ విచారణ చేస్తున్నారని త్వరలో వీటన్నిటిపై ముఖ్యమంత్రిగా నివేదిక తీసి నివేదిక తప్పించుకొని. తప్పు చేసిన వారిని వదిలిపెట్టి ప్రసక్తి లేదని అన్నారు. గ్రామలలో త్వరలో రోడ్లు కాలువలు మౌలిక సదుపాయాలు ఎన్ ఆర్ జి ఎస్ ద్వారా పరిష్కారం అవుతాయని తెలిపారు. గ్రామ సభలు, భూ సదస్సులను ప్రతి ఒక్క రైతు వెల్లి తమ సమస్యలను పరిష్కారం చేసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి బీసీ పార్లమెంటనాయకులు సురేంద్ర యాదవ్, దొరసామీ నాయుడు, రఫీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ దోమల దినోత్సవం



మదనపల్లె,మేజర్ న్యూస్ : పట్టణంలోని బిటి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మదనపల్లి నందు ప్రపంచ దోమల దినోత్సవంపై విద్యార్థిని విద్యార్థులందరికీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. కృష్ణవేణి అవగాహన కల్పించారు. దోమలతో ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని లేదంటే మలేరియా వ్యాధి వ్యాపిస్తుం దని, రోగాల బారిన పడే అవకాశం ఉందని తెలిపారు.ప్రతి సంవత్సరం ఆగస్టు 20వ తేదీన దోమల దినోత్సవం జరుపుకుంటారని తెలిపారు. మన చుట్టు పక్కల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం, ప్రతి ఒక్కరికి దీనిపై అవగాహన కల్పించడం, ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకెళ్లడంతో పాటు మలేరియా వ్యాధిని వ్యాప్తి చెందకుండా మన పరిసరాలను శుభ్రంగా ఉంచు కోవడంలో ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సి పాల్ డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ రాఘవరెడ్డి, డాక్టర్ శైలజ, డాక్టర్ చిన్నారెడ్డి కళాశాల విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇసుక ట్రాక్టర్‌ను సీజ్



రాజంపేట, మేజర్ న్యూస్ రాజంపేట రూరల్ మండలం ఎగువ మందపల్లి వద్ద చెయ్యేరు నది నుండి ఇసుక అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను రెవిన్యూ శాఖ ఆర్ఐ రాజేష్, సీఐ పవన్ కుమార్ సీజ్ చేశారు. రాజంపేటలో ఇసుక క్వారీని నూతన ప్రభుత్వం మూసి వేయడంతో డిమాండ్ అధికంగా ఉంది. దీంతో ఇసుక అక్రమ రవాణా విచ్చలివిడిగా జరుగుతోంది. ఇసుక అక్రమ రవాణాను అరికట్టడం అధికారులకు తలకు మించిన భారం అవుతోంది.

# మండల అధికారులను కలిసిన పార్లమెంటు ఉపాధ్యక్షులు



సుండుపల్లె, మేజర్‌న్యూస్ సుండుపల్లి మండల కేంద్రంలో మంగళవారం తహసిల్దార్ దైవా దినం, ఎస్సై శ్రీనివాసులును రాజంపేట టిడిపి పార్లమెంటు ఉపా ధ్యక్షుడు భగవాన్ సహాయ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారికి దుశ్యాలు వాతో సన్మానించి మాట్లాడారు. ప్రజా, రైతు సమస్యల పరిష్కారం కోసం పనిచేయాలని కోరా మన్నారు. కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ మైనార్టీ సీనియర్ నాయకులు చాంద్ భాషా, ఖాజాబీర్, మల్లి కార్జున, బాలకృష్ణ నాయుడు పాల్గొన్నారు.

# క్రైస్తవ ఆస్తులు కూల్చివేసిన వారిపై చర్యలు తీసుకోవాలి : సిపిఎం డిమాండ్!!



రైల్వే కోడూరు మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరులో, దక్షిణ లూథర్ చర్చి, కాంపౌండ్‌లో ఉన్న బ్రిటిష్ కాలం కట్టిన క్వార్టర్స్‌ని నివాసం ఉన్న వాటిని అర్ధరాత్రిలో కొంతమంది రౌడీలతో జెసిపి, ద్వారా కూల్చడం, అడ్డొచ్చిన వారిపై దౌర్జన్యంగా దాడి చేయడం, సిపిఎం తీవ్రంగా ఖండిస్తుందని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్ చంద్రశేఖర్ ఆరోపించారు. మంగళవారం, సంఘటన స్థలాన్ని, సిపిఎం, మండల నాయకులు లింగాల యానాదయ్య, బండారు రాజశేఖర్, పరిశీలించారు. బాధితులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. చర్చి ఆస్తులపై, కొంతకాలంగా రెండువర్గాల మధ్య, సమస్యలు ఉన్నాయని తెలిపారు. వాటిని శాంతియుతంగా చర్చల ద్వారా పరిష్కరించుకోవాలన్నారు. క్రైస్తవ ఆస్తులు అమ్మకూడదు కొనకూడదు అని గతం లో కోర్టు తీర్పులు ఇచ్చున్నాయని తెలిపారు. విద్యా, వైద్యశాలలో, ఏర్పాటు చేసి, ప్రజలకు సేవా కార్యక్రమాలు చేయడానికి సొసైటీ తరపున గతంలో ప్రభుత్వం భూములను అప్పజెప్పిందన్నారు. నేడు కోట్ల రూపాయలు విలువరావడంతో, అమ్మకాలు ప్రారంభించారన్నారు. ఇప్పటికే క్రైస్తవఆస్తులు కోడూరులో కృష్ణ లోకేష్ ఐటీ, పెట్రోల్ బంకు స్థలాలు, చర్చి పక్క ఆస్తులు, ఆంధ్ర బ్యాంకు పక్కన పాఠశాల ఆస్తులు, అమ్మకాలు కొనగాళ్లు జరిగాయన్నారు. కొందరు ఫేక్ డాక్యుమెంట్లు, సృష్టించుకుని, కబ్జాలకు పాల్పడు తున్నారని ఆరోపించారు. కలెక్టర్ జోక్యం చేసుకొని వీటిపైన సమగ్ర విచారణ జరపాలన్నారు. నిబంధనలకు వ్యతిరేకంగా క్రైస్తవ ఆస్తులు అమ్మకాలు, దుర్వినియోగానికి, కబ్జాలకు పాల్పడే వాటిన స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. రాత్రుల్లో దొంగతనంగా దౌర్జన్యంగా, పిల్లలు, మహిళలను చూడకుండా కూల్చివేత, దాడులకు పాల్పడిన వారి పైన కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

# విద్యార్థి దశలో ప్రలోభాలకు గురికావద్దు




రామాపురం మేజర్ న్యూస్: విద్యార్థులు విద్యార్థి దశలో వ్యామో హాలకు ప్రలోభాలకు గురి కాకూ డదని రామాపురం ఎస్ఐ వెంకట సుధాకర్‌రెడ్డి అన్నారు. మంగళ వారం మండలంలోని ఏపీ మోడల్ స్కూల్లో విద్యార్థులకు ఫోక్సో చట్టం నందు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఎస్సై హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మహిళల పట్ల మర్యాద పూర్వకంగా నడుచుకోవాలని విద్యార్థి దశలో వ్యామోహాలకు ప్రలోభాలకు గురికాకుండా జాగ్రత్తగా ఉండాలని ఉజ్వల భవిష్యత్తు కొరకు చక్కగా చదువు కోవాలని విద్యార్థులు చెడు మార్గాలను ఎంచుకోకుండా ఉండటం కోసం చట్టా ల గురించి అవగాహన పెంచుకోవాలని అన్నారు. అనంతరం ఆయన విద్యార్థులకు కొన్ని ముఖ్యమైన చట్టాల గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్యామలాదేవి ఎన్ఎస్ఎస్ ఇన్చార్జి కే చిన్న రెడ్డిప్ప ఉపాధ్యాయులు విద్యార్థులు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

## అన్యాక్రాంతమైన పేదల, ప్రభుత్వ భూములకు విముక్తి

## జిల్లా టిడిపి అధ్యక్షుడు చమ్మర్తి జగన్మోహన్ రాజు వెల్లడి



మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : రెవెన్యూ సదస్సుల ద్వారా భూ బాధితులకు సత్వర న్యాయం జరుగుతుందని అన్నమయ్య జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చమ్మర్తి జగన్మోహన్ రాజు పేర్కొన్నారు.మంగళవారం పట్టణం లోని దేవత నగర్ నందు గల రాజంపేట పార్లమెంట్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా చమర్తి జగన్మోహన్ రాజు మాట్లాడుతూ మదనపల్లె ఫైళ్ళ దగ్ధం ఘటన కేసులో రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన వైసిపి నాయకులు భూ ఆక్రమణలు,భూ దందాలు కనువిప్పు కల్పించిందన్నారు. ఈ సంఘటన జరగకముందు రాష్ట్రంలోని పలు కార్యాలయాల్లో ఫైళ్లను దగ్ధం చేసేందుకు ప్రయత్నం చేశారన్నది తేటతెల్లమవుతోందన్నారు.మదనపల్లె ఫైళ్ల దగ్ధం ఘటన కేసును సీరియసుగా తీసుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదల భూములు,ప్రభుత్వ ఆస్తులు అన్యాక్రాంతం కాకూడదన్న ఉద్దేశంతో ఉన్నతస్థాయి అధికారులతో విచారణ ఆదేశించారు.ఈ క్రమంలోనే రెవెన్యూ చీఫ్ సెక్రటరీ సిసోడియ మదనపల్లెకు వచ్చి విచారణ చేపట్టారని, భూ బాధితులు ఎవరైనా ఉంటే తమకు అర్జీలు ఇవ్వాలని సిసోడియా ఇచ్చిన పిలుపు మేరకు రెండు రోజుల్లోనే వందల సంఖ్య లో బాధితులు క్యూ కట్టి అర్జీలు ఇవ్వడాన్ని బట్టి ఏస్థాయిలో భూములు అన్యాక్రాంతమయ్యాయో తెలుసుకోవచ్చునన్నారు. కాబట్టి రెవెన్యూ సదస్సుల ద్వారా ప్రజలకు ముఖ్యంగా భూములు కోల్పోయిన బాధితులకు తగు న్యాయం చేయడం జరుగుతుందన్నారు.సెప్టెంబరు 1వ తేదీ నుంచి ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు.ఈ రెవెన్యూ సదస్సులకు తహసిల్దార్ డిప్యూటి తహసిల్దార్,ఆర్ఐ,వీఆర్వో అవసరమైతే జాయింట్ కలెక్టర్ కూడా వచ్చి హాజరవుతారని తెలిపారు.బాధితులు తమ అర్జీలను గ్రామంలో జరిగే రెవెన్యూ సదస్సులో నేరుగా అధికారులకు ఇచ్చి న్యాయం పొందాలని సూచించారు.ఈ సదవకాశాన్ని ప్రతి ఒక్కరు ఉపయోగించుకొని కోల్పోయిన భూములను తిరిగి స్వాధీనం చేసుకోవడానికి ఓ సువర్ణావకాశమని అభివర్ణించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న మనభూమి,మన హక్కు- చంద్రన్న తోడు అనే ఈ గొప్ప కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్క భూ బాధితుడికి న్యాయం చేకూర్చడంతో పాటు అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములను సైతం తిరిగి రాబడతామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్, రాజంపేట పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్, రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి యాలగిరి దొరస్వామి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# తల్లిబిడ్డల మృతికి కారణమైన జ్యోతిని అరెస్టు చేయాలి

## ఎస్పీకి ఫిర్యాదు చేసిన మృతురాలి బంధువులు



రాయచోటి, మేజర్ న్యూస్: రాయచోటి పట్టణం కొత్తపేట వీధి లో కాపురం ఉండిన రమాదేవి(34) ఆమె ఇద్దరు పిల్లలుతో సహా అనుమానాస్పద స్థితిలో మృతి చెందడానికి కారణమైన అదే వీధిలో ఉన్న గున్నికుంట్ల సచివాలయ ఉద్యోగి జ్యోతిపై కేసు నమోదు చేసి తక్షణం అరెస్టు చేయాలని మృతురాలు రమాదేవి సోదరుడైన నారాయణ ఆమె బంధువులు కలిసి మంగళవారం అన్నమయ్య జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. జ్యోతి అనే సచివాలయ ఉద్యోగి గున్నికుంట్లలో పనిచేస్తున్నది. కువైట్‌కి వెళ్లక ముందు రమాదేవి భర్తతో జ్యోతి వివాహేతర సంబంధం కొన సాగించేది. వృత్తిరీత్యా టైలర్‌గా ఉండే మృతురాలు రమాదేవి వద్దకు వచ్చి బట్టలు కుట్టించుకోవడం లాంటి పనులతో ఆమెతో కూడా కలిసిమెలిసి జ్యోతి ఉండేది. ఇటీవల భార్యపై అనుమానం పెంచుకున్న శ్రీనివాసులు ఇంట్లో సీసీ కెమెరాలు బిగించి తన సెల్‌ఫోన్‌కు కనెక్ట్ చేసుకున్నాడు. శ్రీనివాసులు కువైట్ నుండి వస్తున్నాడని తెలుసుకున్న మృతు రాలు రమాదేవి తనకు ఇవ్వాల్సిన డబ్బులు ఇవ్వాలని జ్యోతి భర్తను ఇంటికి వెళ్లి మూడు రోజుల క్రితం డిమాండ్ చేసింది. ముందుగానే తన భర్తతో సంబంధం ఉందని అనుమానంతో ఊగిపో తున్న జ్యోతి గత శనివారం రాత్రి పదిన్నర గంటలకు మృతురాలి ఇంటి వద్దకు వచ్చి పెద్దగా రభస చేసింది. జ్యోతి అరుపులకు భయపడిపోయిన రమాదేవి ఆమె పిల్లలు లోపల గడియ పెట్టుకొని ఇంట్లో ఉండిపోయారు. జ్యోతి ఇనుప రాడ్డు తీసుకొచ్చి ఇల్లు వాకిలి తీస్తావా లేదా అంటూ గేటును తలుపులు గట్టిగా కొట్టింది. మరుసటి రోజు రమాదేవి పిల్లలు మృతి చెంది కనిపించారు. బాధ్యులని అరెస్టు చేసి తమకు న్యాయం చేయాలని నారాయణ పేర్కొన్నారు.

# ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలి

## క్రమశిక్షణతో అత్యున్నత స్థాయికి ఎదగాలి

## సి.ఐ పురుషోత్తం రాజు



కడప క్రైమ్ మేజర్ న్యూస్: ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ఆదేశాలమేరకు జిల్లా లోని విద్యార్థులు మంచి పౌరులుగా ఎదిగేలా పోలీస్ అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం చెన్నూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని రామన పల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ లలో విద్యార్థుల కు అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థి దశ నుండే క్రమశిక్షణతో అత్యున్నత స్థాయికి ఎదిగేలా భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని చెన్నూరు సి.ఐ పురుషోత్తం రాజు విద్యార్థుల కు సూచించారు. విద్యార్థి దశ నుండే సమాజం పట్ల బాధ్యతాయుతంగా ఉంటూ మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు. బాగా చదువుకుని సమాజానికి, దేశానికి సేవ చేయాలని సి.ఐ సూచించారు. తల్లిదండ్రుల ఆశల్ని, ఆశయాలను నెరవేర్చేలా మీ వంతు కృషి చేసి విజయం సాధించాలని ఆకాంక్షించారు. దేశ భవిష్యత్తు విద్యార్థులపై, యువతపై ఆధారపడి ఉంటుందనే విషయాన్ని గుర్తుంచుకుని నడుచుకోవాలని సి.ఐ పురుషోత్తం రాజు సూచించారు. అవగాహన కార్యక్రమం లో పోక్సో యాక్టు, పిల్లల భద్రత, బాల్య వివాహాలు, ఈవ్ టీజింగ్, డయల్ - 100, రహదారి భద్రత, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, సోషల్ మీడియా, సైబర్ నేరాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను సి.ఐ పురుషోత్తం రాజు తెలియజేశారు.

# డబ్బు చెల్లించినా ప్లాట్ ఇవ్వలేదు

## అధికారులు న్యాయం చేయాలి



కడప ఎర్రముక్కపల్లె మేజర్‌న్యూస్: తనకు అన్యాయం చేసిన పులివెందుల కో ఆరేటివ్ హౌసింగ్ బిల్డింగ్ సొసైటీ పై చర్యలు తీసుకోవాలని ఆ సొసైటీ సభ్యులు రాలు, ఎన్జీవో రిటైర్డ్ ఉద్యోగి రోస్లిన్ అన్నారు మంగళవారం కడప నగరంలోని ప్రకాష్ నగర్ లో ఉన్న ఏపీపీఎఫ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమెమా ట్లాడుతూ పులివెందులలోని కోపరేటివ్ హౌసింగ్ బిల్డింగ్ సొసైటీ వారు. వెంచర్ వేసి స్థలం ప్లాట్ ఇస్తామని చెప్పి తన దగ్గర డబ్బు తీసుకున్నారని ఆరోపించారు. అయితే తనకు ప్లాట్ ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు సీరియల్ ప్రకారం ఇస్తామని చెప్పి మోసం చేశారని వాపోయారు సొసైటీ అధ్యక్షులు గురుప్రసాద్ తన బంధువు వర్గానికి ముఖ్యంగా తెలిసినవారికి, ఇచ్చి డబ్బు కట్టిన తనకు ఇవ్వమని అడిగితే. ఇప్పుడు ఇవ్వడం కుదరదని తర్వాత చూస్తామన్నారని తెలిపారు. గట్టిగా అడిగితే నీ నీకు దిక్కు ఉన్నచోట చెప్పుకో పో అని బెదిరించి భయప డుతున్నారని పేర్కొన్నారు. సొసైటీ ఎలక్షన్ల వరకు తమతో బాగా ఉండి సొసైటీ ఎలక్షన్ అయిపోగానే మాట మార్చారని విమర్శించారు. ఈ సొసైటీలో అనేక అవకతకులు జరిగాయని ధ్వజమెత్తారు ఔట్సోర్సింగ్ వారికి కాంటాక్ట్ బేసిక్ లో ఉన్నవారికి ప్లాట్లు ఇచ్చారని . తాము కట్టిన డబ్బుకు రసీదులు కూడా ఉన్నాయని చెప్పారు. బిల్డింగ్ సొసైటీలో అనేక అక్రమాలు జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్, ఎస్పీ లు ఈ విషయ మై స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు.ఈ సమావే శంలో తిప్పిరిపాటి భానుమూర్తి, మల్లెం విజయభాస్కర్, జె వై ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# నేను రాజకీయాల్లో అడుగుపెట్టినప్పటికీ మీ నాయకుడు రాజకీయాల్లో లేదు

## నన్ను విమర్శించే స్థాయి మీకు మీ నాయకుడికి లేదు



కమలాపురం మేజర్ న్యూస్ : నన్ను విమర్శించే స్థాయి మీకు కాని, వైసీపీ నాయకులకు కానీ, మీ మాజీ ఎమ్మెల్యేకి కానీ లేదని కడప పార్లమెంట్ ముస్లిం మైనారిటీ అధ్యక్షుడు షేక్ ఖాదర్బాషా అన్నారు, కమలాపురం స్థానిక టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేను రాజకీయాల్లోకి వచ్చినప్పటికీ మీ నాయకుడు రాజకీయాల్లోనే లేడని అన్నారు, మా నాయకుడు పుత్తా నరసింహారెడ్డి 2004 లోనే కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నాకు హోదా ఇప్పించారని తెలిపారు, అప్పటినుండి ఇప్పటి వరకు కమలాపురంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నా చేత మా నాయకుడు చేపించారన్నారు, అదేవిధంగా పార్టీపరంగా ప్రజల్లోనూ నా సేవ నా నిజాయితీ గుర్తించి మా నాయకుడు పుత్తా నరసింహారెడ్డి నాకు ఎన్నో పదవులు ఇప్పించారని తెలిపారు, 2009లో టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు, 2014 నుండి 2018 వరకు కమలాపురం పంచాయతీ సర్పంచ్ గా, 2019లో జిల్లా టిడిపి మైనార్టీ అధ్యక్షులుగా ఉన్నతమైన పదవుల్లో నాకు స్థానం దక్కిందన్నారు, నేను సర్పంచ్ గా ఉన్నప్పుడు కోటి 50 లక్షల నుండి రెండు కోట్ల రూపాయల మధ్య సిసి రోడ్లు, 25 లక్షల నుండి 30 లక్షలు వరకు డ్రైనేజ్ పనులు, 40 లక్షలతో త్రాగు నీరుకు పైపులైన్లు, 600 నుండి 700 వరకు పెన్షన్లు, 400 నుండి 500 నిరుపేదలకు ఇళ్ల స్థలాలు నా ద్వారా చేయడం జరిగిందన్నారు, ఇలా ప్రజల్లో ఉంటూ మా నాయకుడు తరపున ప్రజలకు సేవ చేస్తూ ప్రజల అభివృద్ధిలో మేము ముందుంటూ ఇలా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాల్లో మేమే ఉంటున్నామన్నారు, కాబట్టి నన్ను విమర్శించే స్థాయి మీకు లేదని తెలుపుతున్న అన్నారు..

# మూలనపడ్డ పారిశుద్ధ్య వాహనాలు

రూ.లక్షల ప్రజాధనం వృథా




తొండూరు మేజర్‌న్యూస్ : గ్రామీణ వాసులు చెత్త పోయడానికి ఏర్పాటు చేయాల్సిన కుండీలు, వ్యర్థాలను తరలించే తోపుడు బండ్లు,రోడ్లపై మట్టిని, దుమ్మును తొలగించే వాహనం పారిశుధ్య మెరుగునకు వినియోగించాల్సిన ఇలాంటి పరికరాలు,వాహనాలు నిరుపయోగంగా మూలనపడి ఉన్నాయి. స్వచ్ఛ గ్రామీణ ప్రాంతాల్లో,క్లీన్ సంస్థ ప్రకటనలు చేయడం తప్ప ఆచరణలో చూపడం లేదు. గ్రామీణ అభివృద్ధి పదంలో తీర్చిదిద్దడంలో నిర్లక్ష్య ధోరణి స్పష్టంగా కనిపిస్తోంది. ఇళ్ల నుంచే చెత్త సేకరణ,డస్ట్‌బిన్ రహిత నగరం అనే నినాదాలతో రోడ్లపై చెత్త కుండీలన్నింటినీ తొలగించారు. కానీ,నూతన విధానాన్ని పటిష్టం అమలు చేయకపోతుండటంతో చెత్తకుప్పలు రోడ్లపై దర్శనం ఇస్తున్నాయి. లక్షలాది రూపాయల ప్రజాధనాన్ని వెచ్చించి కొనుగోలు చేసిన పరికరాలు నిర్వహణ లోపం కారణంగా తుప్పుపట్టి శిథిలమవుతున్నాయి. సచివాలయం వద్ద ఇవన్నీ మూలన పడి ఉన్నాయి.

# బయోజైమ్ ప్రగతి స్కాలర్షిప్ పంపిణీ

బయోస్టాడ్ సంస్థ ప్రతినిధి ఎస్.జనార్ధన్ రెడ్డి



వేంపల్లె మేజర్‌న్యూస్: పాములూరు గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు బయోజైమ్ ప్రగతి స్కాలర్షిప్ లు పంపిణీ చేసినట్లు బయోస్టాడ్ ఇండియా లిమిటెడ్ ప్రతినిధి ఎస్.జనార్దన్ రెడ్డి వెల్లడించారు. మంగళవారం ఆ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న పది మంది విద్యార్థులకు రూ.2500ల చొప్పున స్కాలర్షిప్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా దేశ వ్యాప్తంగా నాలుగు వేల మంది విద్యార్థులకు రూ. కోటి వరకు స్కాలర్షిప్ లను అందించామన్నారు. చదువులో రాణించేందుకు వ్యవసాయదారుల పిల్లలకు తమ సంస్థ ప్రోత్సాహం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం నాగసుబ్బారెడ్డి, సంస్థ ఎండీ రమేష్, ఎరువుల దుకాణదారులు సంజీవరెడ్డి, బైరిశెట్టి బాలగంగాధర్, ఉపాధ్యాయులు, రైతులు పాల్గొన్నారు.

# పశువుల పెంపకంలో జాగ్రత్తలు తీసుకోవాలి



జమ్మలమడుగు: మేజర్‌న్యూస్ : పశువుల పెంపకంలో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని పశువైద్య శాఖ ఏడి శ్రీధర్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని దేవగుడి, సలివెందుల, గూడెంచెరువు గ్రామాల్లో మంగళవారం జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకంలో భాగంగా పశువులకు గాలికుంటు వ్యాధి టీకాల కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ పశువులకు టీకాలు వేయించడం వలన పాల ఉత్పత్తి తగ్గే శాతం శాశ్వతంగా నివారించవచ్చని, దూడల్లో మరణాలను తగ్గించి ఆరోగ్యంగా ఎదగడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. వచ్చేనెల 18వ తేదీ వరకు ఈ కార్యక్రమం అన్ని గ్రామాల్లో చేపడుతున్నామని పశువుల యజమానులు ఈ అవకాశం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పశు వైద్యాధికారులు దస్తగిరమ్మ, జాన్ సుధాకర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కరుణించవా వరుణ దేవా

వీరభద్రునికి పవిత్ర జలాలతో అభిషేకం



పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ : పులివెందుల పట్టణ పరిధిలోని వీరభద్రుని ఆలయంలో కరుణించవా వరుణ దేవా అంటూ పవిత్ర జలాలతో స్వామివారికి జలాభిషేక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఆలయ నిర్వాహకుల ఆధ్వర్యంలో వర్షం సకాలంలో పడాలని వీరభద్రునికి 108 బిందెల జలాభిషేకం.. ఘటాభిషేకం.. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గూడూరు గురు ప్రసాద్, ఆలయ అర్చకులు బసవరాజు, రుద్ర మూర్తి, తోటం శెట్టి హరి, ఐటిఐ ఆంజనేయులు, రైతుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ శ్రావణ మాసాన్ని పురస్కరించుకొన వీరభద్ర స్వామి ఆశీస్సులతో సకాలంలో వర్షాలు కురవాలని ఎంతో భక్తి శ్రద్ధలతో ఉదయం నుండి స్వామివారికి పవిత్ర జలాలతో భక్తుల చేతుల మీదుగా స్వామివారికి 108 బిందెల జలాభిషేక కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని ఆ దేవుడు కరుణించి వర్షాలు కురవాలని ఈ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# చెన్నూరులో ఘనంగా రవీంద్రనాథ్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



చెన్నూరు, మేజర్‌న్యూస్: చెన్నూరు మండలంలో కమలాపురం మాజీ శాసనసభ్యులు పి.రవీంద్రనాథ్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు వైసీపీ నేతలు ఘనంగా నిర్వహించారు.మాజీ ఎమ్మెల్యే పుట్టినరోజు సందర్భంగా పుష్పగిరి రోడ్డు లోని మూలపాక వద్ద ఉన్న పునీత్ లారెన్స్ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అల్పాహారం అందించారు.అలాగే చెన్నూరు మండల వైసీపీ నాయకులు ఆధ్వర్యంలో చెన్నూరులో కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం ప్రజలలో ఉంటూ ప్రజాసేవకే అంకితమైన తమ అభిమాన నాయకుడు మాజీ ఎమ్మెల్యే పి. రవీంద్రనాథ్ రెడ్డి ఆ దేవుడి అశీసులతో నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని.ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనసార ఆకాంక్షించారు.ఈ కార్యక్రమాల్లో మండల కన్వీనర్ జి.యన్ భాస్కర్ రెడ్డి,ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్,ముదిరెడ్డి సుబ్బారెడ్డి, మైనార్టీ నాయకులు అన్వర్,రబ్,వారిస్,హస్రత్,సొంట్టం నారాయణరెడ్డి, ఎర్రసాని మోహన్ రెడ్డి,అల్లీ శ్రీరామ్ మూర్తి,నిత్యపూజయ్య, చంద్ర, జగన్నాథం, శ్రీనివాసులు, రామాంజనేయులు, పుల్లారెడ్డి, రమణ, పలువురు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు శుభ్రతకు పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి

బహిరంగ ప్రదేశాలలో అవాంఛనీయ కార్యక్రమాలు నిర్వహిస్తే చర్యలు తప్పవు : డి.ఎస్.పి మురళి



పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ : జిల్లా యస్.పి.హర్ష వర్ధన్ రాజు ఆదేశాలపై, ప్రభుత్వ సంస్థల ఆవరణములో, పబ్లిక్ ప్రదేశములలో మరియు రహదారులకు ఇరువైపుల ఉన్న పిచ్చి మొక్కలను, చెత్త చెదారములను మరియు త్రాగి పడవేసిన ఖాళీ మద్యము సీసాలను, ఉపాధ్యాయులు, విధ్యాకమిటి మరియు విధ్యార్థుల సహకారముతో డి.ఎస్.పి మురళి ఆధ్వర్యంలో శుభ్రపరచడమైనది. ఈ సందర్భంగా డిఎస్పి మురళి మాట్లాడుతూ కొంతమంది ఆకతాయులు స్కూల్స్, గదులు, ప్రభుత్వ ఆఫీస్ ఆవరణములు, రోడ్డులకు ఇరువైపువున్న పుట్ పాతులు, పొలాల్లో మరియు ఇతర బహిరంగ ప్రదేశములలో మద్యము సేవిస్తూ అక్కడ ఖాళీ మద్యము సీసాలు, గ్లాసులు మొదలగునవి పడవేసి పరిసరాలను అశుభ్రపరచి ప్రజలకు, రైతులకు మరియు విద్యార్థులకు అసౌకర్యము కలగచేస్తున్నారని, బహిరంగ ప్రదేశములలో మధ్యము సేవించుట నిషేదము అట్టి వారిపై పోలీసులు చట్టపరముగా కఠినమైన చర్యలు ఉంటాయని హెచ్చరిస్తూ, అదేవిధముగా పోలీసులు ఇతర డిపార్ట్ మెంట్ సిబ్బందితో, సమన్వయముగా కలసి పని చేయుట మరియు వారితో వ్యవహరించ వలసిన తీరు గురించి పోలీసు సిబ్బందికి సూచనలు చేయడమైనది. ఇకముందు పోలీసులు మరియు ఇతర డిపార్ట్ మెంట్ ల వారు ఒకరినొకరు సహకరించుకొని ప్రజల సమస్యలను పరిష్కరించుటలో ముందు ఉండాలని పిలుపు నిచ్చారు. పై కార్యక్రమములో పాల్గొని సహకారము అందించిన ప్రతి ప్రతిఒక్కరికీ పోలీస్ డిపార్ట్మెంట్ తరఫున డిఎస్పి మురళి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ శాంతి కోసం ర్యాలీ




జమ్మలమడుగు మేజర్ న్యూస్ : మానవతా సేవాసంస్థ జమ్మలమడుగు జమ్మలమడుగు శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ప్రపంచ శాంతి కోసం ర్యాలీ నిర్వహించినట్లు మానవతా సేవాసంస్థ అధ్యక్షులు బి.టి. నరసింహ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని పలు పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయుల. మానవతా సేవాసంస్థ గౌరవ సభ్యులు, ఇతర సభ్యులు కలిసి ప్రపంచ శాంతిని ఆకాంక్షిస్తూ పట్టణంలో ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల డిప్యూటీ తహసీల్దార్ వేణు గోపాల్ మరియు మండల విద్యాశాఖాధికారి చంద్రశేఖర్ రావు జెండాను ఊపి ర్యాలీ ప్రారంభించారు. డిప్యూటీ తహసీల్దార్ మాట్లాడుతూ మానవతా విలువలు అందరూ పెంపొందించుకోవాలనిసూచించారు. మండల విద్యాశాఖాధికారి మాట్లాడుతూ నేడు సమాజంలో జరుగుతున్న సంఘటనలు గమనించి చెడు అలవాట్లకు దూరంగా వుండి సమాజం కోసం ప్రతి ఒక్కరు పాటు పడాలని సూచించారు. గౌరవ సభ్యులు మస్తాన్ రెడ్డి మాట్లాడుతూ నాణెం నకు రెండు వైపులా అనగా ఒక వైపు చదువు మరొక వైపు మానవతా విలువలు పెంపొందించుకొని మంచి పౌరులుగా వుండాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాతబస్టాండ్ నందు విద్యార్థినీ, విద్యార్థులతో ప్రపంచ శాంతి కొరకు ప్రతిజ్ఞ చేయించారు. అధ్యక్షులు నరసింహ రెడ్డి మాట్లాడుతూ సంస్థ చేస్తున్న కార్యక్రమాలలో ప్రజలు అందరూ భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సభ్యులు రవీంద్ర రెడ్డి, పిల్లలు మంచి విలువలు కలిగి వుండాలనిచెప్పారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ పార్థసారథి, సంజీవ రాయుడు, నరసింహులు పాల్గొన్నారు.

# విసిపై అసత్య అరోపణలు తగవు

## ఖండించిన వైవీయూ అధ్యాపక సంఘం

కడప వైవీయూ, మేజర్‌న్యూస్: యోగి వేమన విశ్వవిద్యాలయ ఇన్చార్జి విసి ఆచార్య కె కృష్ణా రెడ్డి పై పనిగట్టుకొని చేస్తున్న ఆరోపణలు అసత్యాలని వాటిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆ విశ్వవిద్యాల య అధ్యాపక సంఘం తాత్కాలిక అధ్యక్షులు ఆచార్య కృష్ణా రావు,ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎం. సుభోష్ చంద్ర తెలిపారు. ఆచార్య కృష్ణా రెడ్డి వైవీ యూ లో ప్రిన్సిపాల్ గా ఉన్నప్పుడు మహిళతో అసభ్యంగా ప్రవర్తించారని ఎవరూ ఫిర్యాదు చేయకపోయినా, గిట్టని వారు ప్రయివేటు సంభాషణలను రికార్డు చేసి వైరల్ చేయించారని అన్నారు ఏ మహిళతో అసభ్యంగా ప్రవర్తించారని ఆరోపించారో, ఆమె స్వయంగా తనను ఎవరూ ఎలాంటి ఇబ్బంది పెట్టలేదని రాతపూర్వకంగా ఇచ్చారని తెలిపారు. వీటిపై ప్రత్యేక కమిటీ వేసి విచారణ జరిపారని, ఆచార్య కృష్ణా రెడ్డి తప్పు చేయలేదని కమిటీ తేల్చిందన్నారు. అదే విషయాన్ని పాలకమండలి ఆమోదించిందని దానికి సంబందిన పత్రాన్ని అందజేశారు. ఆచార్య కృష్ణా రెడ్డి కృష్ణా విశ్వవిద్యాలయంలో రిజిస్ట్రార్ గా పనిచేసినప్పుడు పాలనా వ్యవహారాల్లో నిక్కచ్చిగా వ్యవహరించినందుకు కొంతమంది కృష్ణా రెడ్డి అవినీతికి పాల్పడుతు న్నారని ఆకాశ రామన్న ఉత్తరం రాశారని తెలిపారు అప్పటి ఒక మంత్రి ప్రోద్బలంతో ఏసీబీ అధికారులు విచారణ జరిపి ఎలాంటి అవినీతి, అక్రమాలు జరగలేదని ధ్రువీకరించారన్నారు. కొంత మంది స్వలాభం కోసం వీగిపోయిన అసత్య ఆరోపణలను పదే పదే ప్రచారం చేస్తూ వ్యక్తిత్వ హననానికి పాల్పడడం బాధ కలిగిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇన్చార్జి విసిగా ఉన్న ఒక విశ్వవిద్యాలయ అద్యాపకుడిపై కక్ష గట్టుకొని తప్పుడు వార్తలు రాయించడంమంచిదికాదని, వాస్తవాలు తెలుసుకొని మాట్లాడితే మంచిదన్నారు

# భక్తిశ్రద్ధలతో మంగళగౌరీ వ్రతం



వేంపల్లె,మేజర్‌న్యూస్: స్థానిక శ్రీగౌరీదేవి ఆలయంలో మంగళగౌరీ వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించినట్లు అధ్యక్షుడు నంబూరు కులాయప్ప, కటిక చంద్రశేఖర్‌లు తెలిపారు. ప్రతి ఏడాది శ్రావణమాసంలో మహిళా మండలి ఆధ్వర్యంలో ఈ వ్రతాన్ని నిర్వహిస్తారన్నారు. ఆలయ అర్చకులు శంకరమంచి ప్రసాద్ శర్మ నేతృత్వంలో మహిళలందరూ వ్రతాన్ని ఘనంగా నిర్వహించారు. గౌరమ్మ... కాపాడమ్మా అంటూ వేడుకున్నారు. ఈ ఏడాది వర్షాలు బాగా కురిసి పంటలు బాగా పండి సుఖశాంతులతో జీవించాలని కోరుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ముత్తైదువులందరికి పసువు, కుంకుమ, గాజులను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మహిళా మండలి అధ్యక్షురాలు రత్నాలు, మాజీ అధ్యక్షులు కొత్తూరు రెడ్డయ్య, నిర్వాహకులు రాజారాం, నామా చంద్రశేఖర్, జయరాం, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## అంకాలమ్మ ఆలయ పునః నిర్మాణానికి సహకరించాలి



రాజుపాళెం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన రాజుపాళెంలోని ఎస్టీ కాలనీలో కొలువై ఉన్న గ్రామ దేవత అంకాలమ్మఆలయపునః నిర్మాణానికిసహకారం అందించాలని ప్రొద్దుటూరు శాసనసభ్యులు నంద్యాల వరదరాజులరెడ్డికి తెలిపారు . మంగళవారం రాజుపాళెం మాజీ సర్పంచ్ బూతురు వెంకట కృష్ణారెడ్డి, వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో ఆ కాలనీ ప్రజలు అంకాలమ్మ గుడి అభివృద్ధి విషయంపై ఎమ్మెల్యేలకు తెలిపారు అంకాలమ్మ ఆలయ విశిష్టతను వివరించారు దేవాలయ అభివృద్ధికి సహకారం అందిస్తామని ఎమ్మెల్యే వరద వారికి తెలపడం జరిగింది.

# లకత్తా ట్రైనీ జూనియర్ మహిళా డాక్టర్ హత్యాచారం,హత్య సంఘటనకు పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలి

## ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కఠినమైన చట్టాలు అమలు చెయ్యాలి

జమ్మలమడుగు రూరల్ మేజర్ న్యూస్: దేశవ్యాప్తంగా ప్రతి ఒక్కరిని తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిన కలకత్తా ఆర్జికార్ ప్రభుత్వ వైద్య కళాశాల జూనియర్ డాక్టర్ పైన హత్యచారం హత్య సంఘటన దారుణం అని మృతి చెందిన జూనియర్ డాక్టర్ మౌమితకు పట్టణంలో గండికోట చారిటబుల్ ట్రస్ట్, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల నివాళి అర్పించారు.ఈ సందర్భంగా గండికోట చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వై చంద్రశేఖర్ రెడ్డి ,డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్ అడ్వకేట్ భూతమాపురం సుబ్బారావు, ఆర్ఎంపి వైద్యుల అసోసియేషన్ నాయకులు కరీముల్లా, సురేంద్ర చారిటీటేబుల్ చైర్మన్ సురేంద్ర లు మాట్లాడుతూ కలకత్తా ఆర్జికార్ ప్రభుత్వ వైద్య కళాశాల మహిళా జూనియర్ డాక్టర్ మౌమిత దేబనాథ్ విధులలో ఉన్న సమయంలో కొంతమంది దుండగులు అత్యాచారానికి పాల్పడి హత్య చెయ్యటం యావత్తు ఈ సంఘటన దేశ వ్యాప్తంగా తీవ్రంగా కలిచివేసిందని, ఈ ఘటన జరిగి పది రోజులు కావస్తున్నప్పటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ సంఘటన పైన నిందితులను పట్టుకోవటంలో స్పందించటం లేదని, ఇప్పటికైనా ఈ సంఘటన పైన కేంద్ర ప్రభుత్వం సిబిఐ ద్వారా త్వరగతిగా విచారణ జరిపించాలని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నైతిక బాధ్యత వహించి తమ పదవులకు రాజీనామా చెయ్యాలని, ఈ సంఘటన మీద బాధ్యత వహించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తూ నిజ నిజాలను బయటికి రాకుండా త్రుంగలోకి త్రొక్కి నిందితులను కాపాడే ప్రయత్నం చేస్తున్నారని అందులో భాగంగా సీఎం మమతాబెనర్జీ సంఘటనను పక్కదారి పట్టించేందుకే ఆమె ఆందోళనకు దిగుతుందన్నారు. మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా ఇలాంటి సంఘటనలు జరగకుండా ఉండాలంటే ముందస్తుగా పోలీసు వ్యవస్థను అప్రమత్తం చేసి విద్యార్థిని,మహిళా విద్యా సంస్థలు దగ్గర ప్రత్యేకంగా నిఘా ఉంచాలన్నారు, మహిళలు పని చేసే సంస్థలలో ప్రత్యేకమైన రక్షణ కల్పిస్తూ



చట్టాన్ని తీసుకురావాలన్నారు. రాత్రిపూట ఆకతాయిల ఆగడాలపై ప్రత్యేకంగా నిఘా ఉంచాలన్నారు. రాత్రిపూట పెట్రోలింగ్ పోలీసుల సంఖ్య పెంచాలన్నారు, ఇలాంటి సంఘటనలు జరగకుండా పోలీసు, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, స్వచ్ఛంద సంస్థలు అందరూ కలిసి విద్యా సంస్థలలో సెమినార్లు నిర్వహించి చట్టాల పైన, నేరాల పైన మాదకద్రవ్యాల పైన భవిష్యత్తు పైన అవగాహన కల్పించాలని వారు కోరారు.కలకత్తా జూనియర్ మహిళా డాక్టర్ వారి కుటుంబానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అండగా నిలబడి అన్ని విధాలుగా ఆదుకోవాలని, తక్షణమే నిందితులను పట్టుకొని వారిని కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిషప్ సంతోష్ కుమార్, బుడగ జంగం నాయకులు నల్లప్ప, ఆర్వి భాష,కుండా భాస్కర్, డివైఎఫ్ఐ పట్టణ ఉపాధ్యక్షులు సుభాన్, ఎస్ఎఫ్ఐ నాయకులు హుస్సేన్ మియా,మధు మరియు ప్రజా సంఘ నాయకులు పాల్గొన్నారు.

# హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన



వేంపల్లె మేజర్ న్యూస్: స్థానిక అక్షర బాలికల జూనియర్ కళాశాల, ఐటిఐ కళాశాలలో హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. మంగళ వారం ఆ కళాశాలల్లో కమ్యూనిటీ డెవలప్‌మెంట్ సొసైటీ ప్రాజెక్ట్ మేనేజర్ వలి ఆధ్వర్యంలో హెచ్ఐవి ఏవిధంగా వస్తుంది.. రాదు అంశాలపై విద్యా ర్థులకు వివరించారు. అలాగే హెచ్ఐవి యాక్ట్ 2017 గురించి కూడా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, యువత హెచ్ఐవి బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలని కోరారు. అంతేకాకుండా హెచ్ఐవి ఎయిడ్స్ పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిటిసి కౌన్సిలర్ ఆంజనేయులు, ఔట్రీచ్ వర్కర్ పుష్పరాజు, సుభాషిని, సిడిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా నేడు భారత్ బంద్ ను జయప్రదం చెయ్యండి

## ఏపీ రాష్ట్ర మాల మహానాడు (జాకట విజయ్ శేఖర్ వర్గం)



కడప మేజర్ న్యూస్ : ఈ నెల ఆగస్టు 1వ తేదీ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు రాజ్యాంగ వ్యతిరేకమైన ఎస్సీ వర్గీకరణకు నిరసనగా దేశవ్యాప్తంగా బహుజన సంఘాలు ఇచ్చిన పిలుపుమేరకు ఆగస్టు 21తేదీ అనగా నేడు బుధవారం భారత్ బంద్ కు సహకరించి జయప్రదం చేయాలని మాల మహానాడు నాయకులను, సంఘాలను, మాల ఉద్యోగస్తులను ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకించే ప్రతి ఒక్కరు కలిసి రావాలని ఏపీ రాష్ట్ర మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు జాకట విజయ్ శేఖర్ కోరడమైనది, ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఇల్లూరి సురేష్, రాయలసీమ అధ్యక్షులు జేష్టది భాస్కర్, జిల్లా అధ్యక్షులు సంజీవయ్య, జిల్లా యూత్ అధ్యక్షులు దినేష్, కడప నగర అధ్యక్షులు చెంచుల డేవిడ్ సత్యారాజ్, జమ్మలమడుగు తాలూకా యూత్ అధ్యక్షులు దీపక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆంజనేయ స్వామికి ముక్కుబడి తీర్చుకున్న టీడీపీ అభిమానులు

## 101 టెంకాయలు కొట్టిన సునీల్ కుమార్ రెడ్డి, చంద్ర యాదవ్



వల్లూరు మేజర్ న్యూస్ : కమలాపురం నియోజకవర్గం ఎమ్మెల్యేగా పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి గెలుపొందితే 101 ఒక్క టెంకాయలు కొడతానని ముక్కుకున్న మొక్కుబడి పెట్టుకున్న టిడిపి నాయకులు చల్ల సునీల్ కుమార్ రెడ్డి, చంద్ర యాదవ్ లు, ముక్కు బడిలో భాగంగా కమలాపురం శాసనసభ్యుడిగా పత్తా కృష్ణ చైతన్య రెడ్డి గెలిచిన సందర్భంగా మంగళవారం వల్లూరు మండలంలోని గోటురు సమీపంలో శ్రీ ఆంజనేయ స్వామి గుడిలో 101 టెంకాయలు కొట్టి మొక్కుబడి తీర్చుకున్న టిడిపి నాయకులు, ఈ కార్యక్రమంలో అభిమానుల ఆహ్వానం మేరకు పాల్గొన్న కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి ఆంజనేయస్వామి దర్శించుకుని టెంకాయ కొట్టడం జరిగింది, అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కమలాపురం నియోజకవర్గం అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు, నియోజకవర్గంలో టిడిపి అభిమానులు, పుత్తా అభిమానులకు అండగా ఉంటామని తెలిపారు, ఈ కార్యక్రమంలో వల్లూరు మండల టిడిపి అధ్యక్షుడు లేబాక నాగేశ్వరరెడ్డి, గోటురు టిడిపి నాయకులు, వల్లూరు మండలంలోని టిడిపి నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు..

# యువతకు ప్రాథమిక జ్ఞానం అవసరం

కడప కల్చరల్ మేజర్ న్యూస్: ప్రపంచం నాగరికత నేర్వనపుడు దేశంలో విశ్వవిద్యాలయాలు ఉండినట్లు తెలుస్తోందని, ప్రపంచానికి మన దేశం జ్ఞాన బిక్ష పెట్టినట్లు పెద్దలు చెబుతున్నారని భారత జాతీయ కళా సంస్కృతి వారసత్వ పరిరక్షణ సంస్థ (ఇంటాక్) జిల్లా చాప్టర్ కన్వీనర్ లయన్ కె.చిన్నపరెడ్డి అన్నారు. ఇంటాక్ కేంద్ర కార్యాలయం సూచన మేరకు మంగళవారం కడప నగరంలోని ప్రభుత్వ పురుషుల కళాశాలలో ఇంటాక్ జిల్లాశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రపంచ వారసత్వ అంశాలపై క్విజ్ పోటీ నిర్వహిం చారు. తొమ్మిది పాఠశాలల విద్యార్థులు పాల్గొన్న ఈ పోటీని ఆయన ప్రారంభించి మాట్లాడారు. మన జాతీయ సంపదను వారసత్వ సంపదగా భావించాలని, అందుకే వాటి గురించిన ప్రాథమిక పరిజ్ఞానం అందించేందుకు, అవగాహన కల్పించేందుకు ఈ పోటీ నిర్వహిస్తు న్నామన్నారుఇందులో బాల వికాస్ పాఠశాలకు చెందిన టి.ప్రదీప్‌కు మార్, జీవై బృందలు ప్రథమ స్థానంలో నిలువగా, శాతినికేతన్‌కు చెందిన నఫీసా, శ్వేతలు ద్వితీయ స్థానం, బాల వికాస్‌కే చెందిన మరో బృందం సభ్యులు ఇ.లాస్య, కె.సుభాష్ మూడవ స్థానంలో నిలిచారు. తొలి స్థానంలో నిలిచిన విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలో పాల్గొంటారని సంస్థ కో కన్వీనర్ పీవీ సుబ్బారెడ్డి తెలిపారు.

# మహిళలకు భద్రత కల్పించండి

## వేదాస్ పాఠశాల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ



వల్లూరు మేజర్ న్యూస్ : కోల్కత్తా లో జూనియర్ డాక్టర్ మహిళపై జరిగిన రేప్ అండ్ మర్డర్ కారణంగా నిరసన తెలిపి మండల పరిధిలోని గణేష్ పురంలో ర్యాలీ నిర్వహించిన వేదాస్ పాఠశాల విద్యార్థులు, వేదాస్ ప్రిన్సిపాల్ విద్యార్థులతో కలిసి మాట్లాడుతూ మహిళలపై జరిగే అత్యాచారం సంఘటనకు వ్యతిరేకంగా నిరసన తెలిపి ర్యాలీ నిర్వహించడం జరుగుతుం దని అన్నారు, వల్లూరు మండలంలో విద్యార్థులు చేపట్టిన ర్యాలీలో పాల్గొన్న వల్లూరు సబ్ ఇన్స్పెక్టర్ సంజీవ రాయుడు మాట్లాడుతూ కోల్కత్తాలో జూని యర్ డాక్టర్ పై జరిగిన హత్యాచారం బాధాకరమన్నారు, ఇటువంటి సంఘ టనలను నిరోధించడానికి మహిళలు తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు, చట్టం దృష్టిలో అందరూ సమానమేనని నేరానికి పాల్పడిన వారు ఎవరైనా సరే శిక్ష తప్పదని తెలిపారు, ఈ కార్యక్రమంలో వేదస్ స్కూల్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బతో మహిళ మృతి



అట్లూరు, మేజర్న్యూస్: అట్లూరు మండల పరిధిలోని ఎస్ వెంకటాపురం అక్కిరెడ్డిపల్లి కాలనీలో టిడిపి కార్యకర్త నారా చిన్న ఎల్లయ్య తల్లి నారా రామసుబ్బమ్మ గత వారం రోజులుగా ఎండ వేడిమికి తాళలేక అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చేరి చికిత్స తీసుకుంటుండగా తీవ్ర అస్వస్థతో మృతి చెందింది సమాచారం తెలుసుకున్న స్థానిక టిడిపి నాయకుడు పాలకొండు రాజశేఖర్ రెడ్డి మృతి చెందిన కుటుంబానికి దహన సంస్కారాలకు 5000/- రూపాయలు ఆర్థిక సాయం చేశారు రామ సుబ్బమ్మ మరణం పట్ల ఆయన సంతాపం వ్యక్తం చేసి వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. జెసిబి సుబ్బారెడ్డి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు ఈ కార్యక్రమంలో పోతిరెడ్డి కృష్ణారెడ్డి, మల్లెంకొండయ్య, పరశురాముడు, కొండూరు వేణుగోపాల్, డీలర్ ఎల్లయ్య, గంగులయ్య టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలు, మత్తుపదార్థాలు అధికారుల అలసత్వమే కారణం .. జనవిజ్ఞాన వేదిక

ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ కోల్ కత్తా డాక్టర్ అమానవీయ ఘటన వర్తమాన స్థితిగతులు అనే అంశంపై స్థానిక జనవిజ్ఞాన వేదిక కార్యాలయంలో జనవిజ్ఞాన వేదిక రాయలసీమ మహాసభల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని మంగళవారం సాయంత్రం నిర్వహించారు.. ఈ సమావేశానికి దేవమని జనవిజ్ఞాన వేదిక జిల్లా సమత కన్వీనర్ దేవమణి అధ్యక్షత వహించారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో చైతన్య మహిళా సంఘం పద్మ మాట్లాడుతూ సమాజంలో నీరసవాహం పెరగడానికి మాదకద్రవ్యాలు మత్తుపదార్థాలు అధికారుల అలసత్వమే కారణమని మంగళవారం సాయంకాలం కోల్ కత్తా డాక్టర్ అమానవీయ ఘటన వర్తమాన స్థితిగతులు అనే అంశంపై స్థానిక జనవిజ్ఞాన వేదిక కార్యాలయంలో జనవిజ్ఞాన వేదిక రాయలసీమ మహాసభల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి దేవమని జనవిజ్ఞాన వేదిక జిల్లా సమత కన్వీనర్ దేవమణి అధ్యక్షత వహించారు ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో చైతన్య మహిళా సంఘం పద్మ మాట్లాడుతూ సమాజంలో నీరసవాహం పెరగడానికి మాదకద్రవ్యాలు మత్తుపదార్థాలు అధికారుల అలసత్వమే కారణమని అన్నారు కలకత్తా డాక్టర్ దుర్ఘటన ఆగాలంటే సమాజం బాధ్యతాయుతంగా మారాలని మహిళా రక్షణ ప్రభుత్వ బాధ్యతని బాధితులు నిర్భయంగా వచ్చి మాట్లాడినప్పుడే నిందితులకు తగిన శిక్షలు పడతాయని ఇలాంటి సంఘటనలు జరిగిన సందర్భంలో మహిళలు ఇంకా ధైర్యంగా ముందుకు అడుగు వేయాలని విరసం వరలక్ష్మి అన్నారు లాయర్ సుదర్శన్ మాట్లాడుతూ నేర స్వభావం సమాజంలో ఆగాలంటే తమ పిల్లలు ఏం చేస్తున్నారనే సమాచారం నిత్యం గమనించారని తల్లిదండ్రులు అలాగే పోలీసులు తగిన రక్షణ కల్పించాలని బాధ్యతలను తీసుకోవాలని అన్నారు సైకాలజీ అనే సబ్జెక్టును గురించి జనవిజ్ఞాన వేదిక సురేష్ ప్రస్తావిస్తూ సమాజంలో మనుషుల సైకాలజీ ఎలా పరిణామం చెందుతుందో వివరించారు ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో కొందరు నేరస్తులకు వెంటనే కఠిన శిక్షలు అమలు చేయాలని మాట్లాడారు రాయలసీమ మహాసభ అధ్యక్షుడు కలందర్ మాట్లాడుతూ వెంటనే శిక్షలు అమలు కావాలని చాలామంది అంటున్నారు గానీ అది సరికాదని సరైన విచారణ జరగాలని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ చెప్పినట్లు కూడా వెంటనే శిక్షిస్తే అసలు నేరస్తులు తప్పించుకోవడానికి అవకాశం ఉందని అన్నారు సుప్రీంకోర్టు కేసునే సుమోటోగా స్వీకరించడం చాలా అభినందింపదని అన్నారు విద్యాసంస్థలలో పర్యవేక్షణ చాలా అవసరమని సూచించారు ఈ కార్యక్రమంలో సిపిఎం సత్యం ఎంపీ జే సలీం, ఇన్నర్ వీల్ ప్రెసిడెంట్ భారతి ,శిరీష



,ముంతాజ్ ,రుక్సానా, సమ్య, జనవిజ్ఞాన వేదిక సునీత , తవ్వా సురేష్, ఇన్సాఫ్ షరీఫ్ ,మహేష్ ,శిరీష జింకా సుబ్రమణ్యం, తదితరులు పాల్గొన్నారు. కోల్ కత్తా డాక్టర్ దుర్ఘటన ఆగాలంటే సమాజం బాధ్యతాయుతంగా మారాలని మహిళా రక్షణ ప్రభుత్వ బాధ్యతని బాధితులు నిర్భయంగా వచ్చి మాట్లాడినప్పుడే నిందితులకు తగిన శిక్షలు పడతాయని ఇలాంటి సంఘటనలు జరిగిన సందర్భంలో మహిళలు ఇంకా ధైర్యంగా ముందుకు అడుగు వేయాలని విరసం వరలక్ష్మి అన్నారు లాయర్ సుదర్శన్ మాట్లాడుతూ నేర స్వభావం సమాజంలో ఆగాలంటే తమ పిల్లలు ఏం చేస్తున్నారనే సమాచారం నిత్యం గమనించారని తల్లిదండ్రులు అలాగే పోలీసులు తగిన రక్షణ కల్పించాలని బాధ్యతలను తీసుకోవాలని అన్నారు సైకాలజీ అనే సబ్జెక్టును గురించి జనవిజ్ఞాన వేదిక సురేష్ ప్రస్తావిస్తూ సమాజంలో మనుషుల సైకాలజీ ఎలా పరిణామం చెందుతుందో వివరించారు ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో కొందరు నేరస్తులకు వెంటనే కఠిన శిక్షలు అమలు చేయాలని మాట్లాడారు రాయలసీమ మహాసభ అధ్యక్షుడు కలందర్ మాట్లాడుతూ వెంటనే శిక్షలు అమలు కావాలని చాలామంది అంటున్నారు గానీ అది సరికాదని సరైన విచారణ జరగాలని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ చెప్పినట్లు కూడా వెంటనే శిక్షిస్తే అసలు నేరస్తులు తప్పించుకోవడానికి అవకాశం ఉందని అన్నారు సుప్రీంకోర్టు కేసునే సుమోటోగా స్వీకరించడం చాలా అభినందింపదని అన్నారు విద్యాసంస్థలలో పర్యవేక్షణ చాలా అవసరమని సూచించారు ఈ కార్యక్రమంలో సిపిఎం సత్యం ఎంపీ జే సలీం, ఇన్నర్ వీల్ ప్రెసిడెంట్ భారతి ,శిరీష ,ముంతాజ్ ,రుక్సానా, సమ్య, జనవిజ్ఞాన వేదిక సునీత , తవ్వా సురేష్, ఇన్సాఫ్ షరీఫ్ ,మహేష్ ,శిరీష జింకా సుబ్రమణ్యం, తదితరులు పాల్గొన్నారు.

# యచకులకు దుప్పట్లు పంపిణీ చేసిన మెగా అభిమానులు

ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ పద్మభూషణ్, డాక్టర్ మెగాస్టార్, చిరంజీవి జన్మదిన వారోత్స వాలు భాగంగా సోమవారం రాత్రి స్థానిక పట్టణ శివాలయం సెంటర్, మైదుకూరు రోడ్, టి బి రోడ్, ఆర్ టి సి బస్టాండ్ లో యచకులకు దుప్పట్లు ఇచ్చారు. ఈ కార్యక్రమంలోముఖ్య అతిధి అడ్వా కేట్ రమేష్ మాట్లాడుతూ ప్రొద్దుటూరు లో చిరంజీవి, రామ్ చరణ్ పుట్టినరోజులు కి ప్రతి ఏటా జన్మదిన వారోత్సవాలు చేయడం చాల గొప్ప విషయం. ఇతర హీరోల కి ఏ అభిమానులు కూడా వారోత్సవాలు చేయరు .అంతటి అభిమానాన్ని సంపాదించుకోవడం చిరంజీవి చాల అదృష్ట వంతుడు. చిరంజీవి నిండు నూరేళ్ల ఆయు ఆరోగ్యాలతో ఉండాలని మన సారా కోరుకుంటున్నాను. నాకు ఈ అవకాశం ఇచ్చిన మెగా అభిమానులు కి నా ప్రత్యేక ధన్యవాదాలు ఈ కార్యక్రమంలో మెగా అభిమానులు, రామా రావు, షరీఫ్ టైర్స్, చంద్రధర్, , బాబు రావు, మధు ,చెన్న రవి,కేశవ, షేక్ నాయక్, పల్లా రఘు,, రాజు, చిన్న, రాము తదితరులు పాల్గొన్నారు.



# మోటార్ కేబుల్ దొంగతనం చేస్తూ దొరికిపోయిన దొంగలు

లింగాల మేజర్ న్యూస్:- లింగాల మండలం అంబకపల్లి గ్రామం వద్ద మంగళవారం మోటార్ కేబుల్ వైర్ దొంగతనం చేస్తూ పట్టుకున్న రైతులు 15 రోజుల క్రితం వారంలోనే రెండుసార్లు రైతుల మోటార్ల వద్ద పొట్ట పగలే ఒకసారి, రాత్రిఒకసారి రైతుల మోటార్ల వద్ద కేబుల్ కట్ చేసి ఎత్తుకు వెళ్ళిన దొంగలు, మంగళవారం మధ్యాహ్నం టైం లో అంబకపల్లి తోటల వద్ద గుర్తు తెలియని వ్యక్తులు ముగ్గురు తోటలలో తిరుగుతూ కనిపించారు. రైతులు చూసి ఎవరు మీరుని అడగగా వారు అక్కడి నుండి పారిపోయారు. రైతులు వెంబడించగా ముదిగుబ్బ కొండ రోడ్లో ఒకరు తప్పించుకొని పోగా ఇద్దరు దొంగలను పట్టుకున్నారు. వారిని రైతులు దేహశుద్ధి చేయగా వారు మేమే దొంగతనం చేశామని ఒప్పుకొని వారి వద్ద నుండి 10 కేజీల కాపర్ వైర్ వారి వద్ద ఉన్నదని రైతులన్నారు. సమాచారం తెలుసుకున్న ఎస్ఐ మధుసూదన్ రావు వారిని విచారణ చేయగా పుట్టపర్తి జిల్లా జానకంపల్లిగా గుర్తించారు వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని రైతులకు హామీ ఇచ్చారు. వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ మాధవరావు తెలిపారు.



# సుదర్శన క్రియతో సంపూర్ణ ఆరోగ్యం...



కలసపాడు, మేజర్ న్యూస్ : కడప జిల్లా కలసపాడు మండలంలోని పెండ్లిమరి, పోరుమామిళ్ల గ్రామంలో ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం నందు ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో సుదర్శన క్రియ ఫాలో ప్ జరిగిందిని ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి సంఘసేవకులు తెలిపారు గతంలో నేర్చుకున్న వారికి రెండు వారాలకు ఒకసారి విద్యార్థిని విద్యార్థులకు ఫాలో ప్ చేయడం ఆర్ట్ ఆఫ్ లివింగ్ కర్తవమని తెలిపారు అలాగే ప్రతిరోజు ఉదయం ఒక గంట వ్యాయామంతో పాటు సూక్ష్మ ప్రాణాయాములు సూర్య నమస్కారములు చిన్నచిన్న ప్రక్రియలు సుదర్శన క్రియ చేయడంతో పిల్లల్లో నిత్యం శక్తి ప్రవాహం జరుగుతూ ఉంటుందన్నారు రోజు చేస్తున్న పిల్లలు ఎంతో ఉత్సాహంగా ఆనందంగా ఒత్తిడికి లోను కాకుండా రోజంతా గడుపుతారన్నారు పోరుమామిళ్ల పెండ్లి మరి కస్తూరి గాంధీ బాలికల పాఠశాల%డ% కాలేజ్ విద్యార్థిని విద్యార్థులు కస్తూరి గాంధీ కాలేజీ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు